డాక్టర్ ఆర్. ఎం. ఏ. ముత్తుకృష్ణనాయుడు
శ్రీరామబాణం
సర్వరోగ నివారిణి
(పథ్యనిబంధనలు లేవు)
ప్రపంచములో ఒకటే రేవు చిన్నట్లుగా, సర్వరోగములకు ఒకే ఔషధమును వాడి, పిన్నలు - పెద్దలు వారి వ్యాధులను పూర్తిగా నయముచేసి కొనవచ్చును. పథ్యనిబంధనలు లేవు. 10 మోతాదుల స్యాచెట్టు రు 3/- లు మాత్రమే.
ఆర్. ఎం. ఏ. ముత్తు అండ్ కో., ఉదు. ఉల్బణవ్యాధుల నివారణకు నిపుణులు.
8, సౌత్ మాసి వీధి, మదురై.

Reg. No. 1118.
ఆంధ్రపత్రిక
విడిపత్రిక ఒకఅణా.
300049
Founder : K. NAGESWARA ROW
Vol. 31. THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 21-11-1944 No 189

సాంఘిక సమస్యా పరిష్కారానికి కొత్త ప్రయత్నం

ప్రత్యేక కమిటీ నియామకానికి నిష్పక్షనాయకుల తీర్మానం

సర్ తేజ్‌బహదూర్ సప్రూగారి కృషికి మహాత్ముని సంపూర్ణ సహకారం

రాజకీయపక్షాలతో సంబంధం వున్నవారు కమిటీలో వుండరాదని గాంధిజీ షరతు

న్యూఢిల్లీ, నవంబరు 19: సాంఘిక, రాజకీయ సమస్యల పరిష్కారమునకు మార్గము సూచింప ఒక కమిటీ నేర్పరుచుటకు నిష్పక్షనాయక మహాసభ స్థాయి సంఘమువారు నిశ్చయించిరి.

ఈ నిర్ణయము గాంధిమహాత్ముని సంపూర్ణామోదము పొందియున్నది. ఈకమిటీకి అన్ని విధముల తోడ్పడ మహాత్ముడు వాగ్దానము గావించెను.

నిన్న, నేడు యిచ్చట జగిన స్థాయి సంఘ సభలో నామోదింపబడిన తీర్మానమును విడుదల చేయుచు నిష్పక్ష నాయకుల మహాసభాధ్యక్షుడు సర్ తేజ బహదూర్ సప్రూగారు పై విధముగా ప్రకటించిరి.

స్థాయి సంఘ తీర్మాన మిట్లున్నది: "సాంఘిక సమస్యా పరిష్కారమునకై గాంధి మహాత్ముడును, జిన్నాగారును గావించిన సంభాషణలు భగ్నమైనందువల్ల ప్రస్తుత మేర్పడిన పరిస్థితులు నన్నిటిని సభ్యులు విచారించి, సాంఘిక సమస్యకును, మైనారటీల సమస్యకును సంబంధించిన అన్ని విషయములను రాజ్యాంగ, రాజకీయదృక్పథము నుండి పరిశీలించుటకు ఒక కమిటీ నేర్పరుపవలెనని మూలకముగా తీర్మానించుచున్నారు. ఈ కమిటీ వివిధపక్షముల వారితోను, తత్పక్ష నాయకులతోను (ఈ సమస్యతో ప్రమేయముగల మైనారటీలతో సహా) సంప్రదించి రెండు నెలల లోగా స్థాయిసంఘమువారికి పరిష్కార మార్గమును సూచింపవలెను.

ఈ పరిష్కార మార్గమును అన్నిపక్షముల వారిచేతను అంగీకరింపజేయుటకు స్థాయి సంఘమువారు సరసమును అన్ని చర్యలు గైకొందురు.

స్థాయిసంఘ సభ్యులను నియమించుటకును కాలక్రమేణ వారి పేర్లను ప్రకటించుటకును స్థాయిసంఘమువారు; సర్ తేజబహదూర్ సప్రూగారికి అధికార మొసంగుచున్నారు.

సర్ తేజబహద్దూర్ సప్రూగారు పత్రికా ప్రతినిధులసమక్షములో ముగ్ధపరచుచు యిచ్చట స్థాయిసంఘము వారేర్పరుపనిశ్చయించిన కమిటీయందును వారిలో తాను గాంధిమహాత్ముని యెడుట నుంచెనని యు, మహాత్ముడు గానిని సంపూర్ణముగా అంగీకరించి యుండెనని యు చెప్పిరి.

కమిటీసభ్యులను తానెంకను యోచుకొనలేదని సర్ తేజబహద్దూర్ సప్రూగారు చెప్పిరి.

కాంగ్రెస్ నాయకులను విడుదల చేయవలెను

సర్ సప్రూగారిట్లుచెప్పిరి: సంగకులు, లెక్కలు తెలుపవలసినదని కోరిన యెడల ప్రభుత్వము వారు న్యాయమునుసైఖరి నవలంబించి కమిటీకారిపని సులువు చేయవలెను. కాని యింత కంటెము ఖ్యమైన పని మరియొకటి కలదు. కమిటీ వారిపని సులువు చేసి, దేశములో తగిన వాతావరణమును నెలకొల్పవలెనన్న యిప్పుడు చెరసాలలో బంధింపబడియున్న కాంగ్రెసు నాయకులను విడుదలచేయుటకృత్యవసరము. ఇంకను వారిని చెరసాలలో నుంచవలసిన కారణ మేమియు నాకు కనిపించుటలేదు. ఐనప్పటికి దీనిని నేను ఒక పరతుగా నూహించుటలేదు.

సహాయపడమని జిన్నాను కోరు ఉద్దేశ్యము

ఒక పక్షములో చేరియున్న వారు

2-వ పేజీ చూడుడు

సప్రూగారి కృషి: గాంధీ అభయం

న్యూఢిల్లీ, నవంబరు 19: భారత సాంఘికసమస్యా పరిష్కారానికై స్థాపించదలచిన కమిటీని గురించి గాంధిజీతో చెప్పినప్పుడు, మహాత్ముడు తనతో ఈ క్రిందివిధముగా అన్నాడని సర్ తేజ్ సప్రూగారు పత్రికాప్రతినిధుల సభలో తెలియజేశారు:

"ఈ కమిటీకి నాసంపూర్ణ సహకారం లభ్యమవుతుంది. మీ ఇష్టం వచ్చినప్పుడు, నన్ను పిలిపించుకోవచ్చు. కోచినప్రశ్నలు వేయవచ్చు. కోరిన సహాయాన్ని నావద్ద మీరు పుచ్చుకోవచ్చు."

సర్ విజయరాకు డాక్టర్ ఆఫ్ లా బిరుదం

కాశీ విశ్వవిద్యాలయంలో

బెనారెస్, నవంబరు 19: బెనారెస్ హిందూవిశ్వవిద్యాలయంవారు ఆంధ్ర మహాసభాధ్యక్షులూ, విజయనగరం మహారాజకుమారులూ ఐన సర్ విజయానంద గజపతిగారికి డాక్టరు ఆఫ్ లా బిరుదాన్ని ఒకటి పక్కరించదానికి నిశ్చయించారు. ఈ విశ్వవిద్యాలయపు స్నాతకోత్సవం నవంబరు 26 న జరుగుతుంది. ఆరోజునే ఈ బిరుదప్రదానం జరుగుతుంది.

జర్మన్ ప్రజల అయోమయస్థితి

తానే నియంతగా హిట్లర్ ప్రవర్తన?

లిస్‌బాన్ (పోర్చుగాల్), నవంబరు 17: నిజంగా హిట్లర్‌కు కనక ఏమన్నా సంభవించి ఉంటే, తమను పరిపాలిస్తున్నవారెవరో కూడా తెలియని అయోమయ స్థితిలో జర్మన్ ప్రజలున్నారనీ, నిజవిషయాలు తెలుసుకునే అవకాశం ఆ ప్రజలకు ఏమాత్రంలేదనీ వెల్లడౌతుంది. 'కాని, హిట్లర్, గోబెల్స్ ఇద్దరూకూడా నజాన్ని దాచలేరు.' అని లిస్‌బాన్ జర్నల్ ఒక సంపాదకీయం వ్రాసింది.

హిట్లర్ తానే నియంతలన్నట్లు ప్రవర్తిస్తున్నాడు

'హిట్లర్ లాగడి తినమంచి పైకి పోయిన వాళ్ళనుచిర్నీ తొక్కివేసి పైకి పోయాడనీ, అప్పుడే జర్మనీకి తానే నియంత అయినట్లు ప్రవర్తిస్తున్నాడనీ స్పష్టమౌతోంది. హెస్ ఇంగ్లాండులో ఖైదీగా ఉన్నాడు. గోరింగ్ సంగతి సందర్భాలు ఏమీ తెలియడమే లేదు. గోబెల్స్ మాత్రం వస పోసిన పిట్టలా వాగుతూనే వున్నాడు. కాని హిట్లరు స్థానంలో వ్యవహరిస్తున్న వ్యక్తి హిమ్లర్. 'రహస్య దళానికి, పోలీసు బలగానికి నాయకుడైనవాని' కార్యాలయానికి నేడు ఆదేశంలో అత్యంత ప్రాధాన్యం వచ్చింది. దీనికి వేరే వివరణ అక్కరలేదు జర్మనీ ఇన్నాళ్ళుగా చీకూ పుకుబలంతో, దౌర్జన్యంతో పాలింపబడుతోంది. అటువంటి దేశానికి పోలీసు బలగాధిపతి నాయకుడు అవడంలో వింతలేదు.

హిమ్లర్‌ను నాయకుడుగా నియమిస్తూ హిట్లర్ ప్రకటన

లండను, నవంబరు 16: రెండురోజుల క్రిందట బెర్లిన్‌లోని ఛాన్సెలరీలో జరిగిన నాజీపార్టీ నాయకుల సమావేశంలో హిట్లర్ ప్రకటనవల్ల హిమ్లర్ జర్మనీకి నాయకుడుగా నియమింపబడినట్లు జర్మనీనుంచి ఇటీవలే స్టాక్‌హాం చేరిన ఒక ఆటస్థదేశీయులవల్ల తెలిసిందని డెయిలీమెయిల్ విలేఖరి వాల్టర్ ఫార్ వార్త పంపాడు.

హిట్లర్ అసమావేశానికి హాజరుకాలేదు. నాజీ పార్టీ కార్యాలయ థివతివిన డాక్టర్ లామర్స్‌ను తన తరపున వ్యవహరించవలసిందిగా పంపాడు. 'హెన్రిచ్ హిమ్లర్‌ను ఉపనాయకుడుగానూ, నాతర్వాత నాయకుడుగానూ ప్రకటిస్తున్నాను' అన్న హిట్లర్ ప్రకటనను లామర్స్ చదివాడు.

ఆ సమావేశానికి సంబంధించి వచ్చిన ఇంకొక వార్త ప్రకారం హిట్లర్ నుంచి సర్వాధికారాలనూ హిమ్లరు పొందాడనీ, ఇప్పుడు జర్మనీ పరిపాలకుడు హిమ్లరేనని తెలియవచ్చింది.

ఆ సమావేశానికి గోబెల్స్, హిమ్లర్, బోర్మాను (ఈ సమావేశం వరకూ ఉపనాయకుడు) గ్రాండ్ అడ్మిరల్ డోనిట్జు, ఫీల్డు మార్షల్ కీటెల్, హిమ్లరుకు కుడిచెయ్యి అయిన కౌల్టను బ్రన్నరు హాజరయినారు.

హిట్లరు ఆందోళన

లండను, నవంబరు 14: స్టాక్‌హోమ్‌నుంచి వాలెస్ కింగ్ ఈదుకు విశేషాలు పంపాడు: అక్టోబరు చివరరోజులలో హిట్లర్ బ్రతికి ఉన్నాడనేదుకు దాఖలాలు వున్నాయి. కాని అతడు చాలా ఆందోళన చెందుతూ ఉన్నాడన్న సూచనలుకూడా బహుళంగా వున్నాయి. రోజులలో అతడు కేవలం తన ఆయుధ సమ్మోహకమైనరైలుబండిలో నేగడిపేవాడు. యోర్కుడా కూడా 2 రోజులకు మించి వుండలేదు. రాత్రులప్పుడు ఆరైలుబండిని ఏదో ఒక సారంగంలో పెట్టేవారు. ప్రపం

2-వ పేజీ చూడుడు

హిట్లర్‌కు శస్త్రచికిత్స

మాట్లాడలేని స్థితిలో వున్నాడని ఒకవార్త

స్టాక్‌హోమ్, నవంబరు 19: జర్మనీ ఛాన్సెలర్ హెర్ హిట్లర్ నోరు విప్పి మాట్లాడేస్థితిలో లేడని స్వీడన్‌లోని ఒక పత్రికకు జర్మనీనుంచి తెలిసింది. ప్రొఫెసర్ వాన్ ఇకెన్ అనే గొంతువైద్య నిపుణుడిచే హిట్లర్ గొంతుకకు శస్త్రచికిత్స జరిగినదనీ, ఆ మూలంగా ఈ పరిస్థితి ఏర్పడిందనీ కూడా తెలుస్తుంది.

నిర్బంధంలో?

లండన్, నవంబరు 18: హెర్ హిట్లర్ మానసిక స్థితినుంచి తెలపడంలో నిపుణుడైన డాక్టర్ విలియం బ్రాన్ బ్రిటిషు ప్రభుత్వానికి దాఖలుచేసిన నివేదికను బట్టి హిట్లర్ ప్రస్తుతం దైహికంగానూ, రాజకీయంగానూ నిర్బంధంలో ఉంచబడినట్లు తెలుస్తోంది.

బుడాపెస్టుయుద్ధంలో తుదిఘట్టం

జర్మనీ సమీపమార్గాలలో రష్యన్‌బలాల కేంద్రీకరణ

మాస్కో, నవంబర్ 19: మార్షల్ స్టాలిన్ తనసైన్య నివహాలను తూర్పు ప్రస్యాసుంచి పోలండ్‌నుండా జర్మనీకిగల అతిసమీప మార్గంమీద సమీకరిస్తున్నట్లు ఇవ్వాళటి వార్తలవల్ల తెలుస్తోంది.

అటు బుడాపెస్టుయుద్ధం కడపటి ఘట్టంలో పడుతోంది. ఇది తుదివిడత అని పరిశీలకుల అభిప్రాయం.

మార్షల్ మాలినా విస్కీ ఈశాన్య హంగరీలోని ప్రధాన రస్తాపై ఉన్న ఇగర్ కోటమీదికి ఒక కత్తెరవ్యూహం పన్నుతున్నాడు. మాస్కోలోని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి ఇట్లా వ్రాశాడు:

హంగరీలో జరగుతున్న యుద్ధం ఈ రాత్రిబుడాపెస్టునుంది ఈశాన్యంగా కదిలిపోతోంది. యుద్ధం ఆప్రాంతంలో కేంద్రీకృతమయేటట్లు కనపడుతోంది. హంగరీ రాజధాని నగరంపై తాను తుదిదెబ్బకొట్టకమునుపే ఆక్కడిజర్మన్లను నాశనం చేయడమో, ఎదురుకు పనికిరాకుండా చేయడమో చేయాలని మార్షల్ మాలినాస్కీ ఉద్దేశంలా కనపడుతుంది. ఈ ప్రాంతంలో జర్మనుల బలం చాలభాగం టాంకులపై ఆధారపడిఉంది. అని ఇప్పటికేచాలా దెబ్బతిని ఉన్నాయిగాని, కస్తారంగా వున్న రష్యన్ రంగంలో వాటిసామర్థ్యాన్ని చులకనచేయరాదు.

బుడాపెస్టు సమీపంలో యుద్ధాలు కిగ్గిలోయినట్లు కనపడుతోంది. స్థానిక పోరాటాలుమాత్రం జరుగుతున్నాయి. శ్రేష్ఠులైన రష్యన్ శత్రువులు ఎదిరిపక్షం వారి రక్షణశ్రేణులమీదికి తీసుకరాబడుతున్నాయి.

బుడాపెస్టు-మిస్కోలో రైలుమార్గం వెంబడి జరుగుతున్న పోరాటం ముగియనున్నది. ఈ మార్గంలో అధికభాగం రష్యనుల చేతులలో ఉంది. ఇంకాకొన్ని ప్రదేశాలు జర్మనుల, హంగేరియనులచేతుల్లోనే ఉన్నాయి. మిగతవాటినికూడా వశపర్చుకోవాలని వాళ్లు తరచుగా తీసుకుదాడులు చేస్తున్నారు. రాకపోకల మార్గంగానే కాకుండా, ఎదిరిపక్షపు రక్షణలలో ఒకటిగాకూడా ఈ రైలుమార్గానికి ప్రాధాన్యంఉంది. ఈ మార్గాన్ని ఛేదించుకుని ముందుకు పోవాలని రష్యన్లకు ఉద్దేశం. అట్లాచేస్తేనే వారు బుడాపెస్టుకు ఉత్తరానగల ప్రాంతాలలోకి చొచ్చుకుపోయి, అక్కడ్నించి స్లొవేకియా రాజధాని నగరమైన బ్రాటిస్లావ్ వైపుకు పోవడానికి వీలుంచికొంటుంది.

ఇండియా, చైనా పైప్‌లైన్

బర్మాలోని మిత్రసేనలకు పెట్రోలుసప్లయి

న్యూఢిల్లీ, నవంబరు 19: భారతదేశంనుంచి బర్మాపండా, చైనాకు ఒక చమురు గొట్టం వేయబడుతోందని ఇవ్వాళ ప్రకటించబడింది. ఈగొట్టం కలకత్తాలో ప్రారంభమై బెంగాల్, అస్సామ్‌లనుంచి పాత్కై పర్వతాలమీదుగా బర్మాలోకి పోయి భామోలోసం పోరాడుతున్న మిత్రబలాల వెనుకనున్న హుకాంగ్, మొగాంగ్ లోయలనుండా ముందుకు పోతున్నది. పర్వతాలకు ఇటుపక్కనున్న బలగాలు ఇప్పటికిప్పుడే ఈగొట్టం వలన ప్రయోజనం పొందుతున్నాయి.

ఈ గొట్టంద్వారా పోయేవి విమానాలకు పనికివచ్చేగానూ, మోటార్లకు పనికి వచ్చే చమురు డీసెల్ నూనె పిట్టన్నిటినీ చైనాకు పంపాలని ఉద్దేశ్యం. ఇవి చైనాలో కొరవడి ఉన్నాయి.

ఈ గొట్టం వాగులగుండా, నదులగుండా, పర్వతాలలోగా, అరణ్యాలలోగా పోతుంది. దీనిని వేసేవారు చాలా అవస్థలు పడ్డారు. కొందరు జపానువారిచే చంపబడ్డారు కూడా. ఈ కార్యభారం యావత్తును ఇద్దరుఅమెరికనులు వహించారు.

తక్కువధరలలో నాణ్యమైన కాఫీ

స్టేన్స్ యెరుపులేబిలు శుభ్రమైన కాఫీ, స్టేన్స్ వేయించిన గింజలు.

స్టేన్స్ ఎరుపులేబిలు. శ్రేష్ఠమైన పాతరు కాఫీ. ప్రత్యేకంగా ప్యాకింగుచేసిన వాక్యంటిన్నులలో దాని క్రొత్తదనము తగ్గిపోదు. అందరికీ నచ్చినరకము అందరికీ అందుబాటులో నున్న ఖరీదు. 3, 7, 14, 20 పౌండ్ల టిన్నులలో ప్యాకింగు చేయబడినది.

వేయించిన గింజలు: మంచి పైరులనుండి మంచిరకము గింజలు కోరేవారికి యివి తృప్తికరముగా నుండును.

Stanes RED LABEL PURE COFFEE

సౌత్ ఇండియా, కోయంబత్తూరులో, టి. స్టేన్సు అండ్ కంపెనీ లిమిటెడ్‌వారి ప్రాదేశ్య.

మదరాసు యేజంట్లు:-మెసర్సు విశ్వం బ్రదర్సు, 12-13, థైనాబజారు, మదరాసు.

ట్రిచి యేజంట్లు:-మెసర్సు అప్పుగం అండ్ కో., వారానేషన్ గార్డెన్ లైన్సు, రెప్పాలుం పోస్టు, తిరుచునాపల్లి.

కుంభకోణం యేజంట్లు:-మెసర్సు. అలగిరిస్వామి, మర్చంటైల్ యేజంట్సు, రైల్వేస్టేషన్ హనుబార్ కాలువరోడు, కుంభకోణము.

అనివార్యమైన బుకింగు ప్రతిబంధకములుండుట, డీలర్లకు క్రమముతప్పకుండ సప్లయిచేయలేకున్నాం అందుచే, సాధ్యమైనసమస్తులు, హామీయంబట్టు సప్లయిచేసిన తరుణములో, చేయించినగింజలు వారికి ధారాళముగా పంపబడుచున్నవి.

దక్షిణ చెల్లిస్తేనే, టిక్కెట్లు!

బెజవాడ స్టేషనులో ప్రయాణీకుల కడగండ్లు

డాక్టర్లు గోసెళ్ల వెంకటేశ్వర్లుగారిట్లు వ్రాయుచున్నారు:

బెజవాడ స్టేషనులో రైలు బళ్లలో దేనుటకు ముందుగా ½ గంట లగాయతు ప్రయాణీకులకు టిక్కెట్లుయీయ మొదలుపెట్టుటయు ఒక్క పావుగంట కాలంమాత్రం టిక్కెట్లుయిచ్చి, మరల బుక్కింగు మూసివేయుటయు, జరగుచున్నది. అందువలన చాలామంది ప్రయాణీకులు యిబ్బందులపాలు కావలసి వచ్చుచున్నది. మరియు టిక్కెట్లు చార్జీలుకాక ఏదో కొంతదక్షిణ చెల్లించినగాని, టిక్కెట్లు దొరకుటలేదు. యీ విషయంగా బహిరంగముగా లంచములు పుచ్చుకొనుట, చాలామంది ప్రయాణీకులకు తెలిసినదే. లంచములు యియ్యలేనివారికి టిక్కెట్లు దొరకుట దుర్లభముగా నున్నది. గాన రైల్వే అధికారులు వెంటనే తగు శ్రద్ధవహించి యీ లంచగొండితనమును, మాన్పి ప్రయాణీకుల యిబ్బందులు తొలగింపగోరుచున్నాను.

30 మైళ్లలో 3 లక్షలమిత్రసేన

పశ్చిమదిశనజర్మనీపై విజృంభణ: గైలెంకిర్షెన్ పట్టణపతనం

న్యూయార్క్, నవంబరు 19: నగర వీధులలో దాహోదాహ యుద్ధం జరిపిన మీదట, అమెరికన్ సేనలు మెట్జ్ లో మూడోవంతు ఆక్రమించుకున్నవని న్యూయార్క్ రేడియో ప్రకటిస్తున్నది.

జర్మనీలోని రోర్‌నదిని చేరడానికి మిత్రసమైన నిరవధికం లొమ్మిదిన్నర మైళ్లు పురోగమించినట్లు జర్మనీనుంచి వస్తున్న వార్తలు తెలియజేస్తున్నవని కూడా ఇదే రేడియోప్రకటన తెలుపుతున్నది.

గైలెంకిర్షెన్ పతనం

గైలెంకిర్షెన్ పట్టణం మిత్రవశమైందని మిత్రద్వితీయసైన్యంతో ఉన్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు: ఇక్కడ శత్రుప్రతిఘటన ఏమంత తీవ్రంగా సాగలేదు. దీన్నిపట్టుకున్న అమెరికన్ నవమసైన్యం ఈశాన్యదిశగా ఇంకా పురోగమిస్తున్నదని జర్మన్ విదేశ వార్తాసంస్థ మిలిటరీ విలేఖరి ప్రకటిస్తున్నాడు.

న్యూయెన్‌కు ఎనిమిదిమైళ్ల దూరంలో వున్న ఐస్విలర్ పట్టణ పరిసరాలను అమెరికన్ గస్తీదళాలు చేరినవి. ఐస్విలర్ ఆకెన్ నగరానికి 9 మైళ్లు ఈశాన్యంగావున్నది. ఇప్పుడు ఈప్రాంతే యుద్ధరంగం ఐస్విలర్ పరిసరాలనుంచి హెర్ట్‌జెన్ ఆడవిద్వారా పోతున్నది.

థియోన్విల్లీకి 15 మైళ్లు ఈశాన్యంగా వున్న లాక్ స్ట్రాఫ్ పట్టణ సమీపంలో అమెరికన్ కృతీయసైన్య పుటాంకులు జర్మనీ సరిహద్దును దాటినవని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు. తృతీయ సైన్యరంగంలో జర్మన్ సేనలు నోజంతా తిరోగమనం సాగించినవి.

మెట్జుపై మిత్రసేనలచక్రబంధం పూర్తి అయింది. ఇప్పటివరకు మిగిలివున్న ఒక రహదారికూడా నరికివేయబడింది.

జర్మనీ ముఖద్వారాలలో జనరల్ ఐసెన్‌హోవర్ ప్రారంభించిన ముప్పేట ముట్టడి నిరాఘాటంగా సాగిపోతున్నదని పారిస్‌నుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

రూర్ పరగణావైపుకి విజృంభిస్తున్న బ్రిటిష్ అమెరికన్ సేనలు గైలెంకిర్షెన్‌ను దాటిపోయినవనీ, జనరల్ పాటన్ సేనలు లక్సెంబర్గు సరిహద్దువద్ద జర్మనీలో ఒకటిన్నరమైళ్లు చొచ్చుకుపోయినవనీ కూడా ఇదేవిలేఖరి తెలియజేస్తున్నాడు.

ఫ్రెంచిసేనలు బెల్‌ఫోర్టు దుర్గానికి 4 మైళ్లు దూరంలో వున్నవి.

రాజమండ్రిలో దయ్యములు!

రాజమండ్రి, నవంబరు 19;

దానవాయిపేటలో, ఒక గృహస్థుని యింట దయ్యముల హడావుడి ఎక్కువగా నున్నది. ఇంటిలోని పాలు, పెరుగు గిన్నెలను పాయిఖానావద్ద పారవేయుచున్నవి. ఇంటిలోని పరుపులను దొడ్డిలో పారవేయుచున్నవి. కూరలు పెట్టుకొను బీరువాను తలక్రిందులు చేయుచున్నవి. దయ్యములు దృష్టికి కనిపించవు - అల్లరి మాత్రము ఎక్కువగా నున్నది. 17, 18 తేదీలలో వీటి అల్లరికి అంతము లేకుండెను. నేడు వీటి హడావిడి కొంత తగ్గినది. (స్వ. వి.)

జర్మనుల మూడో ప్రచండాయుధం!

లండను, నవంబరు 19: అద్భుతమైన ఆయుధాలను ఉత్పత్తి చేయటంలో జర్మనీకి అనంతమైన సామర్థ్యం కన్పిస్తోంది. ఇంతవరకూ వచ్చిన రెండు ఆయుధాలకే లోకం విస్తుపోతూ ఉంటే జర్మనీ ప్రకృతి శాస్త్రజ్ఞులు గ్లయిడర్ "రాకెట్"లు తయారు చేస్తున్నారని స్టాక్‌హోం వార్తలు ఇట్లు తెలుపుతున్నవి. "బ్రిటను మీదకు బాంబులు తీసికొనిపోయే నిమిత్తం జర్మనులు త్వరలోనే వైమానికులు లేని గ్లయిడరులను ప్రయోగించవచ్చునని ఇచటి శత్రు సంబంధీకులు చెబుతున్నారు. పెద్దపెద్ద విమానాలలో తీసుకపోయి ఈ గ్లయిడరులను వదుంచుతారట." (యు. ప్రె. ఇం.)

మూలవిద్యా శిక్షాలయము

మహాత్ముడు ప్రారంభించుట

వర్ధా, నవంబరు 19: హిందూస్తానీ తాలీమీ సంఘంవారు ఏర్పరచిన అఖిలభారతీయ మూలవిద్యా శిక్షణాలయాన్ని గాంధీమహాత్ముడు ఈ మధ్యాహ్నం సేవాగ్రామంలో ప్రారంభించారు. ఉపనిషత్తులోంచి శ్లోకాలు ఖురాను లోంచినూ, రాలు చదివి కొలదిసేపు ప్రార్థనలతో కార్యక్రమం ఉపక్రమించారు.

సరిహద్దు రాష్ట్రాలనుంచి తప్ప మిగిలిన అన్ని రాష్ట్రాలనుంచి సుమారు 50 మంది విద్యార్థులు గావచ్చారు. వీరిని సంబోధిస్తూ మహాత్ముడు మూలవిద్య యొక్క నిజమైన స్ఫూర్తిని వివరిస్తూ ఇలా చెప్పారు. దీని కిప్పటిపేరు 'నయీతాలీం' లేక నవ్యవిద్య; చదువుకొనేవారి వయస్సునుబట్టి ఈ విద్య పాఠ్యక్రమం కాదు. ఇది గ్రామపరిక్రమల ఆసరాన నేర్పేజీవనవిద్య. నిజంగా మూలవిద్యాస్థాపకుడైన ఉపాధ్యాయుడు అజన్మాంతమూ స్త్రీ పురుషులకు విద్యాబోధ చేయజాలినవాడు కావాలి.

గాంధీగారు ఇంకా ఇలా చెప్పారు. "ఈ విద్యను మీదిగా యోచుకొని మీ మీ రాష్ట్రాలకు తీసికొనిపోగలిగితే మీ యీరాక సార్థకం అవుతుంది. మూలవిద్యలో కృషి సల్పేవాడు అస్పృశ్య హింసలతో నిరోధించి సత్యనేవకు చెందుతాడు. యుద్ధము హింస సంభవించనితీరున నవ సమాజమును నిర్మించాలి. తత్కృషి సల్పేవానికి సర్వస్వరూపుడైన పరమేశ్వరుడే బలము నిచ్చును—"

ఉపన్యాసానంతరము విద్యార్థులను గాంధీగారికి తెలియజేసిరి.

3 లక్షల మిత్రసేన

జనరల్ ఐసెన్‌హోవర్ ప్రస్తుతం పశ్చిమరంగంలో జర్మనీపై పెద్దపెట్టునే విజృంభించాడని చెప్పవలసి వుంటుంది. మూడు సైన్యాలు ఈ విజృంభణలో పాల్గొంటున్నవి దాదాపు 3 లక్షలమంది మిత్రసైనికులు 30 మైళ్ల రంగంలో ఇక్కడ విజృంభిస్తున్నారు. పశ్చిమరంగమంతటా జర్మన్ సైనికబలంకూడా ఇంతేవుంటుంది. స్విట్జర్లాండు మొదలు ఉత్తర సముద్రంవరకు హిట్లర్—కౌడు హిమ్లర్ — 5 లక్షల జర్మన్ సేనను కేంద్రీకరించాడు. జర్మనీకి ముప్తా ప్రమాదం ఆసన్నమైందనే చెప్పవచ్చునని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఇంతకంటె ★ ★ నాణ్యమైనది యుండబోదు

జాబ్‌కో బ్రిలియంటైన్

మద్రాసు రేసులు

అటం మీటింగు

మొదటి రోజు

22—11—44 బుధవారం

టోట్ బెటింగు

1-వ టోట్ — రు. 10/-

2-వ టోట్ — రు. 2-8-0

కడుపునొప్పి

నీవటుల చిక్కువడితివా?

కడుపునొప్పి బాధనుండి విముక్తుడవు గమ్ము, ఎడతెగని అజీర్ణమును సహించి కడుపులో పుండు ఏర్పడువరకు ఆలసింపవలదు. ఇందుకై

మెక్లీన్ బ్రాండ్ స్టమకపౌడర్

నీకు ముఖ్యావసరము

ఈ అమోఘమైన ఔషధము కడుపు సంబంధమైన జబ్బులను కుదుర్చుటలో అద్భుతమైనది. అధిక ఆమ్లమును తగ్గించును. లోపలపుండుచే నుంటబెట్టెడు ఉపరిభాగములను సంరక్షించుటకై, మీద ఒకపొరను ఏర్పాటు చేయును. బాధ సుఖమింపచేసి, పిత్తమును పారద్రోలి, జబ్బు నివారణచేయును. తదుపరి సుఖానుభవము చెప్ప నలవికాదు. నీవు తీసుకొను ప్రతి ఆహారము సంతోషకరముగ నుండుటయే గాక, నీకు మేలొనర్చును తక్షణమే మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్‌ను సంపాదించుము.

హెచ్చరిక!

చౌకరకపు మందులను కొనకుము. ప్రతి ప్యాకెట్టు మీద నుండు "రెడ్ మార్కు యన్నూ, అలెక్సు సి. మెక్లీన్ యొక్క సంతకమును గమనించుడు.



కావలెను

భార్యగతించిన ఒక బ్రాహ్మణ పింఛనుదారునకు యింటిని నిర్వహించుటకు 25 సం॥లు గాని అంతకు తక్కువగాని వయసుగల బ్రాహ్మణస్త్రీగాని, లేదా యెట్టి బాదరబందీలు లేని వితంతువుగాని కావలెను. వివాహవిషయము ఆలోచింపబడును. వివరములకు:— "వంత్" బాక్సు నెం. 1391 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

లక్షోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు 1/12/- నవగ్రహ వశీకరణయంత్రము రు. 3-8-0 లు. పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ

బహుమానము రు. 1,000.

మెనో లైఫ్ పిల్సు అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో దక్కువపరచును. వెల రూ. 5-8-0 మెన్సోలైఫ్ స్పెషల్ ఋతుస్రావమును వెంటనే చేకూర్చుశక్తిగలది వెల రు. 12-4-0 గ్యారంటీ: సాంబ: 2 సం॥ తాత్కాలికముగా గర్భనిరోధానికి గొప్ప ఔషధము. వెల రు. 5-4-0. నిరంతర గర్భనిరోధమునకు రు. 10-4. వీటివల్ల గుణములేదని నిరూపించువారికి రూ. 1000 బహుమానము.

KAVIRAJ L. SINGHA, (A.F.M.)
Gawalmandi, LAHORE. 3 (2-91)

బ్రిటానియా డైమండ్ కంపెని

రంగూన్ కమటములు తయారుచేయువారు

తిరుచినాపల్లి.

ధరలు తగ్గించినది.

బోధనపత్రములకు వ్రాయవలెను చిరునామా.

కుష్ఠు, బొల్లి

వస్త్రాల దేహమచ్చలు, నెగ, నవాలు వ్రాణములు, గజ్జలుండి దురిస్తు: త్వచలాగు బలిబము, జి. వి. రెడ్డి, ప్రొప్రైటరు, వి. రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డ్) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

గంటల పంచాంగం

తారణ సం॥ మార్గశిర శు॥ షష్ఠి
1944 సం॥ నవంబరు 21 మంగళవారం

సూర్యో॥ మ॥ రా॥ 2 18 ఉ॥ పా॥ 12-19 వర్జ్యం ప॥ 4 9 మొ॥ 5-41 రు.

శు॥ సప్తమి నవంబరు 22 బుధవారం

సూర్యో॥ రా॥ 12 31 క్రమ ప॥ 11-23 వర్జ్యం ప॥ 3-11 మొ॥ 4.42 రు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ మార్గశిర శు॥ షష్ఠి
మంగళవారము

ధాన్యంధరలు

1944-45 లో ధాన్యపు ధరలను హెచ్చించవలసిన అవసరం లేదనుటూ మదరాసు ప్రభుత్వం వారు మొన్న ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా తెలియజేశారు. ధాన్యపు ధరలను గురించీ, ధాన్యోత్పత్తి కయ్యే ఖర్చులను గురించీ, రైతుకు కావలసిన ఇతర వస్తువులయొక్క వెలలను గురించీ యావద్వివరాలూ సివిల్ సప్లయిల కమీషనరుగారు విచారణ చేశారనీ, 1943-44 లో ధాన్యానికి నిర్ణయించబడిన ధరలను పెంచవలసిన అవసరం కనిపించదనీ ప్రభుత్వంవారు ప్రకటిస్తున్నారు.

గతమాసం నిడుబ్రోలులో జరిగిన ఆంధ్రరాష్ట్ర ధాన్యఉత్పత్తిదారుల సభవారు ప్రస్తుతం ప్రభుత్వంవారు నిర్ణయించిన ధాన్యపు ధర రైతుకు ఏమాత్రం కిట్టుబాటుగా వుండలేదనీ, మారు బేరగాండ్లున్నూ, మిల్లుదారులున్నూ ఎక్కువ లాభాలు గణిస్తూ వుండటంచేత, ఇటు పంట పండించే రైతూ, అటు బియ్యం కొనవలసిన ప్రజలూ యిబ్బందిపడుతున్నారనీ, కాబట్టి ధాన్యం ధర బస్తా రు 12 లుగా నిర్ణయించవలసిందని కోరుతూ తీర్మానించారు. ఈ సభాతీర్మానాలను పురస్కరించుకునే ఉత్పత్తిదారుల ప్రతినిధులు ఈ నెల మొదటివారంలో రాష్ట్రప్రభుత్వాధికారులను సందర్శించి తమ కష్టనిష్ఠూరాలను నివేదించుకున్నారు. కాని, మొన్నటిదినం వెలువరించిన ప్రకటనల ద్వారా ప్రభుత్వంవారు రైతు ప్రజల మొరలను పెడచెవినిపెట్టినట్టు స్పష్టంగా తేలిపోయింది.

ఈ మధ్యనే కేంద్రశాసనసభలో ఆహారసమస్యను గురించి మాట్లాడుతూ ఆహార సభ్యులు శ్రీ వాస్తవాగారు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వంవారికి సహాయపడి, సర్వవిధాలా తోడ్పడవలసిందని కోరారు. ప్రభుత్వంవారు నిర్ణయించిన ధాన్యపు ధర రైతుకు గిట్టుబాటుగా లేదని ఆ చార్యరంగాగా రుపపాదించిన సవరణను భారత శాసనసభవారు రూపొందించారు. ప్రజాభిప్రాయం ఈ తీరున సక్రమమైన అన్ని మార్గాల ద్వారా ప్రకటించబడి నప్పటికీ, మదరాసు ప్రభుత్వంవారు మాత్రం 'ససేమిరా' అనడం విడ్డూరంగా కనిపించక మానదు. నిత్యజీవితంలో రైతు వాడుకొనే వస్తువుల ధరలనూ, ధాన్యపు ధరలను కూడా చక్కగా పరిశీలించామని ప్రభుత్వంవారంటున్నారు. ధాన్యం వెల పూర్వం కంటె దాదాపు రెండు రెట్లు పెరిగిన మాట వాస్తవమే కాని, పశువుల కేమి, వ్యవసాయపు పని ముట్లకేమి, తదితరవస్తుజాలానికి ఎన్నేసి వంతులు ధరలు హెచ్చినవో ప్రభుత్వంవారు పాటించినట్టులేదు. మధ్య వ్యాపారస్తులవల్ల, ప్రస్తుతం బియ్యానికి వచ్చిన కూలీ వున్న తేడాను బట్టి బస్తాకొక రూపాయ లాభం పోతున్నదనీ, మధ్య దళారీదారులను తప్పించి, ఈ లాభం రైతుకే వచ్చేట్టు చేయవచ్చుననీ రైతు ప్రతినిధులు చేసిన సూచనను ప్రభుత్వం వారెందుకు ఆమోదించరాదో మాకు బోధపడటం లేదు. ప్రస్తుతం అమలులో వుండే రేటువల్ల మిల్లుదారులు ఎక్కువ లాభాలు గణిస్తున్నారనీ, మార్కెటింగు ఫెడరేషను వారి పరీక్షలవల్ల ఈ విషయం రుజువు చేయబడిందనీ, ఉత్పత్తిదారులంటున్నారు. ప్రభుత్వంవారీ వివాదాన్ని నమ్మటానికి సిద్ధంగా లేని పక్షంలో, కొన్ని మిల్లులను కమాండియరు చేసి ప్రభుత్వమే వాటిని నిర్వహించటానికి అభ్యంతరం వుండనక్కర లేదు. మిల్లురేటు తగ్గుదలవల్లనూ, గోనెసంచుల ధర తగ్గటంచేతనూ రైతుకు కొంతలాభం రావచ్చునని ప్రభుత్వంవారు ప్రకటించారు ఈ లాభం ఎంత మాత్రమైనదీ ప్రభుత్వంవారు స్పష్టపరచకపోయినప్పటికీ, అది స్వల్పాతిస్వల్పంగా వుంటుందనీ, అందువల్ల రైతుకే మంతనహాయం కలగబోదనీ పూహించవచ్చు. ఇదివరలో కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరులలో ధాన్యానికి వేరు వేరు వెలలుండేవి. ప్రస్తుతం ఈ నాలుగు జిల్లాలకు ఒక రేటు నిర్ణయించారు. ఇది కొంత మేలు. తమవద్ద నిలవవుంచుకోదగిన ధాన్యపరిమితిని హెచ్చించవలసిందని కూడా రైతులు కోరుతున్నారు. ప్రభుత్వంవారీ విషయమై అసలు ప్రస్తావించనేలేదు. ప్రభుత్వంవారు కేవలం తమ ఉద్యోగుల సలహాలపైనే ఆధారపడక, ప్రజాప్రతినిధుల ద్వారా రైతుల కష్టసుఖాలను తెలుసుకొని, ప్రజాభిప్రాయాన్ని మన్నించాలని కోరుతున్నాము.

అంధ్ర విజ్ఞానాభివృద్ధికి నైజాం ప్రోత్సాహం

గులాంమహమ్మదుగారి ప్రసంగం

గుంటూరు, నవంబరు 19: ఆంధ్రవిశ్వవిద్యాలయ పట్టప్రదానసభలో స్నాతకోపన్యాస మొసగిన నైజాంప్రభుత్వపు ఆర్థిక సభ్యుడు గులాం మహమ్మదుగారికి నేటి దినం ఉదయం గుంటూరు మునిసిపలు సంఘంవారు స్వాగతపత్రం సమర్పించిరి. ఈ సన్మానసభకు సర్ సి. ఆర్. రెడ్డి, కలెక్టరు భాస్కరరావు నాయకులు. డా॥ ఎ. కృష్ణస్వామిగార్లుకూడ పాల్గొనియుండిరి. ఛేర్మను జాలయ్యగారు సన్మానపత్రమును చదివి సమర్పించిరి. నైజాంరాష్ట్రంలో అన్ని పాఠశాలలందును తెలుగుపిల్లలకు తమ మాతృభాషలో విద్య నేర్చుకు నేపాకర్యంకలుగజేయవలయునని సన్మానపత్రంలో కోరబడెను.

గులాం మహమ్మదుగారు సన్మానానికి ప్రత్యుత్తరమిస్తూ నైజాం రాష్ట్రంలో అన్ని ప్రాథమికపాఠశాలలందును తెలుగులో విద్యగరిపే సౌకర్యమున్నదనియూ, కాని రాష్ట్రంలో ఆంధ్రులతోపాటు మహారాష్ట్రులు, కన్నడులు యున్నందున మాధ్యమిక ఉన్నతపాఠశాలల్లోను, విశ్వవిద్యాలయంలోను మూడు భాషలలో బోధన జరుపవలసియుండుటచే ఈ ఏర్పాటులు చేయ వీలులేదనియు, అందుచే విశ్వవిద్యాలయంలో హిందూస్థానిలో బోధనజరుపబడుచున్నదనియు చెప్పిరి. ఆంధ్రుల విజ్ఞానాభివృద్ధికి అన్నివిధముల తోడ్పడ నైజాం ప్రభుత్వంవారు సిద్ధంగ వున్నారనికూడ గులాం మహమ్మదుగారు చెప్పిరి. దేశంలోని ప్రజాహితి సేవకులు కేవలం తమ కీర్తి ప్రతిష్ఠలకు ఆశపడక దేశీయులు ఉద్ధరణకు లక్ష్యంగా పైకొని కృషిసలుపవలెనని హితముసగిరి.

అమెరికాలో వ్యవసాయాభివృద్ధి

7 మహాయత్నములు

వాషింగటన్, నవంబరు 17: టెన్నెసీలోయ వ్యవస్థపంటివి దేశాన్నంతకునూ ఆవరించి ఉండే విధంగా 7 పెద్ద జలధారీ వ్యవస్థలను స్థాపించవలెనని అధ్యక్షుడు రూజువెల్టు తలపెట్టిన యోచన 12 ఏళ్ళ అధ్యక్షుతలోను మిక్కిలి ఆశాపరంగా ఉందని, ఈ యోచనను ఈ వారంలో సూచించాడనీ వాల్‌స్ట్రీటు జర్నలు తెలుపుతోంది. ఈ వ్యవస్థల కయ్యేఖర్చు అంచనా వేయలేదు. కాని లక్షల కోట్ల డాలర్లు వ్యయంచేయాలి ఇవన్నీ టెన్నెసీలోయ వ్యవస్థ ననుసరించి ఉంటవి. వీటి వలన వరదలు అరికట్టి, నీటి పారుదల కల్పించి, పొలాలు తయారుచేసి, విద్యుచ్ఛక్తి అందజేయ నౌతుంది.

పత్రికా సమావేశంలో ఈ యోచనను తక్కిస్తూ లారెన్స్ సాగరమార్గానికి 2850 లక్షల డాలర్లు నెచ్చించే విషయమై కాంగ్రెసు శీఘ్రమే పూనుకోగలదనుకుంటున్నానని రూజ్వెల్టు తెలిసెను. తలపెట్టిన నదీ వ్యవస్థలో ఇది రెండో కొలికిగా ఉంటుంది.

పౌరవిమానయానం

ఆకాశమార్గాలు

చికాగో, నవంబరు 19: అమెరికా, బ్రిటన్, కెనడాదేశాలు భావి పౌరవాయుయాన విషయంలో ఒక పద్ధతికి అంగీకరించనని సోమవారం మధ్యాహ్నానికి ఒక ప్రకటన జరుపవచ్చునని ఒకరన్నారు ఇచట మిగిలిన 51 జాతులవారు ఈ పద్ధతి ఒప్పుకుంటే సైన్యాధికారు లంగీకరించగానే లోక ఆకాశమార్గాన తేర్పడునను కుంటున్నారు. శాంతంగా పాటే ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య వాయుసంచారంలో "పూర్ణ విమానా" లుంటవి. అనగా అంతర్జాతీయ ఆకాశమార్గ వాణిజ్యంలో పాల్గొనే రాజ్యాలు అవసరాన్ని బట్టి తరుచుగా విమానయానం సాగించుకోవచ్చు. అయితే లాభదాయకమైనపద్ధతి ననుసరించి ఉండాలి. అన్ని రాజ్యాలకు సమానావకాశాలుండవు. ఇందువలన వాయుసంచారంలో పైకెక్కాని రాజ్యాలు స్వదేశాలలో తొలుత పాల్గొనే వీలుంటుంది. అంతర్జాతీయ ప్రయాణాలు సాగించగలిగేవరకు ఈ సదుపాయం ఉంటుంది. తర్వాత పోటీలకు సిద్ధపడాలి.

లోకమంతటా అందరకూ విభేదంలేకుండా ఆదరణ ఉంటుంది. ఒక దేశానికి ఇంకోదేశంలో వాయుయాన అధికారాలు ఇస్తే అలా అధికారంపొందిన దేశానికి స్వదేశయానంలో స్వంత హక్కులు నెల్లవు.

భామోవద్ద జపానుతిరుగుదాడి

కాండీ, నవంబరు 19: ఉత్తర బర్మాలో భామోనగర ఆగ్నేయ రంగంలో జపానువారు నిన్న టాంకులతో ఒక తిరుగుదాడి జరిపారు. 3 లేక 4 గందల గజాలమేర వారికి లాభించింది. వైనీయ 38 వ దళం వారి నక్కడ నిలిపివేసింది.

తూర్పున ఈదళానికే చెందిన ఇతర దండ్లు మోరూక్ ప్రాంతంలోని జపానీయులను తరిమివేశాయి. అవిధంగా భామోనుంచి మోరూక్‌కూ, మ్యోథిట్‌కూ పోయే మార్గం పరిచేయబడింది

ఆగ్నేయాన వైనా బలగాలు భామోనమ్మాన్ మార్గాన్ని భామోనుంచి మాన్నికి 1 మైలు దక్షిణంగా సరిచేశారు.

జర్మనులక్ష్యస్థితి

(1-వ పేజీ తరువాయి)

నాభిప్రాయాన్ని ప్రతి ఉదయం హిట్లర్‌కు స్వయంగా చెప్పే తీర్మితిచ్‌కు కూడా అక్షణిమాసే అవకాశం వుండేదికాదు.

అక్టోబరులో అతడు రెండంటే రెండే సార్లు బెర్చెటెస్ గాడెన్‌కు పోయాడు. అప్పుడైనా అక్కడ ఆట్టేసేపు ఉండలేదు. హిట్లర్ ఫోటోగ్రాఫులుతీసేహీనిచ్ హాఫ్‌మన్‌కు సెప్టెంబర్ 2 వ వారం తర్వాత మళ్ళీ ఆ అవకాశం దొరకలేదు. ఆ వారంలో హిట్లర్ తన ప్రధానకార్యాలయంలో జపాన్ రాయబారికి స్వాగతమిచ్చాడు. ఆ సందర్భాన తీసుకుబడినదే ఇంతవరకూ ఆఖరుఫోటో.

హిట్లర్ బహిరంగంగా కనిపిస్తూండడంవల్ల జర్మనీలో వ్యాపకులతన్నాపిస్తున్న సూచనలు నిన్నను అధికార ప్రకటనలలో కనిపిస్తున్నాయి.

అంజుమానుఇస్లామియా సంఘము

గుంటూరులోని పై సంఘం తరఫున మహమ్మదు మస్తానుగారు గులాం మహమ్మదుగారికి సన్మాన పత్రం సమర్పించి ఈ సంస్థకు నైజాంప్రభుత్వంవారు విరాళమొసంగవలయునని కోరిరి. నైజాంప్రభువు మొదటి లక్ష్యము తమరాష్ట్రప్రజల అభివృద్ధియనియు అటుపిమ్మట ఆఖిలభారతస్థాయి అభివృద్ధికి వారు విరాళములొసగి తోడ్పడుచున్నారనియూ, కేవలము జిల్లాస్థాయిన సహాయం ఒసగుట అసంభవమనియు గులాం మహమ్మదుగారు తమప్రత్యుత్తరంలో సూచించిరి.

సర్ సప్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

గాని, రాజకీయ సమస్యల విషయమై తీవ్రాభిప్రాయములు వెలిబుచ్చిన వారు గాని కమిటీలో నుండరాదని గాంధీగారు తలచిరి. ఈ అభిప్రాయముతోనే నే కీలవించుచున్నాను. దేశ సమస్యలను నిష్పాక్షిక బుద్ధితో విచారించు బుద్ధిగల రిటైర్డు న్యాయమూర్తులను కమిటీలో నియమింపవలెనని సంకల్పించుచున్నాము. ఇద్దరు, ముగ్గురు మేము వ్రాసిన దానికి ప్రత్యుత్తరములు పంపియున్నారు. డా॥ అంబేడ్కరుగారు ప్రభుత్వోద్యోగి యగుటవల్ల కమిటీ సభ్యుడుగా నుండ వీలులేక పోయినను, సలహా, సూచనలు గావించి ఆయన తోడ్పడునని తలచుటకు మంచి కారణములుకలవు ఒకరిద్దరు ఐరోపీయులు గూడ నా దృష్టిలో నున్నారు. కమిటీకి తోడ్పడ వారు సంసిద్ధులైయుండు నెడల వారిని కమిటీలో చేర్చెదను.

ఒక విలేఖరి యడిగిన ప్రశ్నకు సమాధాన మొసంగుచు కాల్పకమేణ, జిన్నాగారిని కమిటీకి తోడ్పడవలెనని కోరుట తన ఉద్దేశ్యమై యుండెనని సర్ సప్రూగారు చెప్పిరి.

సాంఘిక, రాజకీయ సమస్యలపై జరుగు చర్చ పాక్షికదృష్టితో గాక, న్యాయస్థానములలో న్యాయమూర్తు లవలంబించు నిష్పాక్షిక న్యాయదృష్టితో విచారింపబడవలెననుట కమిటీ ప్రధానోద్దేశ్యము గదా అని ఒక పత్రికా ప్రతినిధి గావించిన సూచనకు 'ఔను' అని సర్ తేజబహద్దూరుగారు సమాధానము చెప్పిరి.

కమిటీవారవలంబించు పద్ధతి

ఈ కమిటిలో 15 నుండి 20 వరకు సభ్యులుండవలెనని నా ఉద్దేశ్యము కమిటీయేర్పడగానే, దేశసమస్యలపై ప్రతి ప్రముఖ నాయకుని యభిప్రాయమును అడిగి కనుగొనగా రారంభించును. నామటుకు నేను ఎట్టి పరాభవమునకును లెక్కచేయను "మీరెవ్వరి ప్రతినిధులూకారు. ఈ సమస్యకు పాష్పించు అర్హత మీకు లేదు" అని కమిటీయెదుట యెవ్వరు చెప్పినను నేను లక్ష్యపుచేయను. ఈ కమిటీకి తోడ్పడుట కేవలము బిచ్చికము.

కమిటీవారియెదుటనుంచు ప్రతిపత్రమును మేము ప్రచురింపదలచుచున్నాము కమిటీవారియెదుట నుంచబడిన విషయజాలమంతయు కమిటీవారి నివేదికతో సహా ప్రజలయెదుట నుంచబడును. ప్రతిపార్టీ అభిప్రాయమును అర్థముచేసికొని, అన్ని పార్టీలవారికిని రాజీచేయు ఒక సంఘముగా పనిచేసి, తమ స్వాతంత్ర్యతనై, తమకు మంచిదనితోచిన పరిష్కారమును సూచించుట ఈ కమిటీ యత్నమైయుండును. దానిని పూర్తిగా అంగీకరించుటకు, లేక కొంత వరకు అంగీకరించుటకు లేదా దానిని నిరాకరించుటకు ప్రతిపక్షము వారికిని స్వాతంత్ర్యము వుండును. జయాపజయముల ప్రసేయము దీనిలో నేమియు లేదు. కమిటీవారు తమ కార్యభారమును నిర్వర్తించిన తరువాత, అప్పుడు అంతకంటె పెద్దసభకు ఒక అఖిలపక్ష మహాసభనుగాని, కన్వెన్షనునుగాని సమావేశ పరచగూడదా అను విషయమును వివిధపక్ష నాయకులు విచారింపవలసియుందురు.

రాజప్రతినిధి ఆమోదింపలేదు

ఈ విషయముల నన్నిటిని నేను గాంధి మహాత్ముకి తెలిపితిని. ఇప్పుడు స్థాయి సభ్యులవారు గావించిన తీర్మానము యొక్క తాత్కాలిక చిత్తు అప్పుడే తయారు చేయబడెను. ఈ సూచన రాజప్రతినిధి ఆమోదము పొందెనని ఢిల్లీలో ప్రకటింపబడిన వార్త నిరాధారము. గత మూడు మాసములనుండి నాకును రాజప్రతినిధికిని ఉత్తర ప్రత్యుత్తరము లేమియు జరిగియుండ లేదు. ఈ సూచనలతో రాజప్రతినిధికిగాని, మరే ఉద్యోగికిగాని యెట్టి ప్రమేయము లేదు.

పరిష్కారమునకు మహాత్ముని ఆతురత

అక్టోబరు మాసాంతమున నేను మహాత్ముని కొక ఉత్తరము వ్రాయుచు స్థితికరంలేంత ఉపద్రవకరముగా పరిణమించుచుందెనో తెలియజేసితిని. గాంధి-జిన్నా సంభాషణలు భగ్నమైన మీదట ఒప్పుకబడిన ఉపన్యాసములలో 'అంతర్యుద్ధము' అను పదమును ప్రయోగించినందులకు నేనెంతయు చింతిల్లుచున్నాను. అంతర్యుద్ధములో నాకెంత మాత్రమును నమ్మకము లేదు. ఈ దేశములో అంతర్యుద్ధమునకు అవకాశమున్నదనగూడ నేనునమ్మను. అఖిలపక్ష సభకు సమయ మాసన్నమైనదని తలువుకు సూచించిరని నేను మహాత్ముకి తెలిపితిని. మహాత్ముని మనస్సులోగూడ అట్టి ఆలోచనయే యుండెనని నే నెరుంగుదును. కాని నా ఉద్దేశ్యమాత్రము ప్రస్తుత పరిస్థితులలో అట్టి అఖిలపక్ష సభివల్ల సంతృప్తికరములు ఫలితములు కలుగవనియే.

సమయం ప్రారంభమున నేను గాంధి మహాత్మునితో నా స్థితికరణలు చర్చించితిని. కన్వెన్షను సూచనకు మహాత్ముడు ప్రతికూలాభిప్రాయము గలవారుగా నుండెరాదు. అని మహాత్ముడు చెప్పెను. (అ. ప్రె)

14,00 జపాన్ నౌకలనాశనం

మూడేళ్ల యుద్ధంలో జపాను అపార నష్టాలు

వాషింగటన్, నవంబర్ 19: మూడేళ్లయుద్ధంలోను అమెరికానౌకలు 14 వందల జపానునౌకలను ముంచినవి. ఈ జపాను నౌకల పరిమాణం 4076000 టన్నులంటుంది. అంతేకాక 10 వేల జపానువిమానాలను కూల్చినవి, లేదా ధ్వంసంచేసినవి పసిఫిక్ సముద్రంలో 8170000 చదరపు మైళ్ల మేరలోనుండి జపానువారిని వెట్టివేసినవి. నౌకాశాఖవారు ప్రచురించిన కరపత్రంలో ఈ సంగతులు వెల్లడి యినవి.

జననష్టం

ఇంతవరకు 29 వేలమంది ఇనికలు మరణించారు. 9 వేలకుపైగా తప్పిపోయారు. 40500 మంది జైళ్లపాలుపడ్డారు. 30500 మంది గాయపడ్డారు.

సన్నాహం

ఇంతవరకు 940 వేల లక్షల డాలర్లు నౌకాయుద్ధంలో వెచ్చించారు. నౌకాశాఖ 100 లక్షల 300 వేల టన్నుల ఓడలను సన్నద్ధపరచింది. 62 వేల విమానాలను సంకీర్ణం చేసింది.

చైనా యుద్ధకృషి

ఉత్పత్తిని అధికమొనర్చ నిపుణుల సహాయం

చుంకింగు, నవంబరు 19: చైనాలో యుద్ధసామగ్రి ఉత్పత్తి అధికము చేయుటకై సంపదడిక్ డోనాల్డు వెల్సనుగారు మార్షలు చాంగ్‌కైషేక్‌గారితో సంప్రదించిన విమ్మట యుద్ధకృషి విషయమున చైనాలో నూతనోద్యమం ప్రారంభం కాగలదని చెప్పిరి. ఈ విషయమై చైనాలో ఇప్పటికే కొంతపని ప్రారంభమైనదనియు, త్వరలో నూతన కార్యక్రమములు అమలులోనికి రాగలదనియు, తత్ఫలితం ఉత్పత్తి అధికంకాగలదని తనకు విశ్వాసం కలిగినదనియు చెప్పిరి. ఉత్పత్తిని అధికం చేయుటకై తాను అమెరికానుండి కొంత మంది నిపుణులను తనతో చైనాకు తీసికొని వచ్చెననియు, వారి సహాయంతో చైనా పారిశ్రామికులు ఉత్పత్తి అధికం చేయగలరనియు వెల్సనుగారు నూచించిరి.

బీహారురోడ్లకు అభివృద్ధికి 30 కోట్లు

పాట్నా, నవంబరు 19: బీహారు రాష్ట్రంలో యుద్ధానంతరం కొత్తరోడ్ల నిర్మాణానికి పాతరోడ్ల పునరుద్ధరణకు స్కీములు తయారుచేయబడినవి. ఇందులకు మొత్తం రూ. 30 కోట్లు యగునని అంచనా వేయబడుచున్నది.

బొలివియాలో విప్లవోద్యమములు

లపాజ్, నవంబరు 21 (ద. అ. మెరికా) లోని బొలివియా రాష్ట్రంలో విప్లవోద్యమము ప్రబలుచున్నదని ప్రభుత్వంవారికి తెలియవచ్చుటచే అధ్యక్షుడు విల్లరోయ్ గారు రాజ్యమంతయు ముట్టడి స్థితియందున్నట్లు ఒక ప్రకటన గావించిరి.

మద్యపానమువల్ల మరణములు

బెజవాడవద్ద విషాద సంఘటన

(స్వకీయ విలేఖరి)

నూజివీడు, నవంబరు 19: నూజివీడు సమీపమునలోనున్న తాతపుట్ల గ్రామములో మొన్న సాయంకాలము కొందరు కల్లుదుకాణములోనికి వెళ్లి, యజమానిని కల్లుపోయవలసినదని కోరిరి. యజమాని మందు ఇద్దరకు కల్లుపోసెను. వారిద్దరు కల్లుత్రాగిన వెంటనే క్రింద పడిపోయిరి. యజమానికంగారుపడి, తక్కినవారికి కల్లు పోయుటకు సందేహించెను. కల్లు పోయవలసినదని వారు బలవంతపెట్టిరి. వివాదము పెరిగి, వారందరును, యజమానిపై కలియబడి, కొట్టి అంగడిలోనున్న బండలలోని కలంతయు తెగత్రాగిరి. ఆ కల్లులో నేమి దోషము కలిసెనో కాని, త్రాగిన వారెల్ల, ఒకరి తరువాత నొకరు క్రిందపడి పోసాగిరి. మొన్న సాయంకాలమునుండి, వారందరు ఒక్కొక్కరు మరణించుచున్నారు. ఇప్పటికి పదిహేను శవములు నూజివీడు గవర్నమెంటు ఆస్పత్రికి శవపరీక్షకు గొనిరాబడినవి. శవపరీక్ష జరుగుచున్నది. శవము లింకను వచ్చుచున్నవి. ప్రాణములతో నున్నవారికి విస్సన్నపేట హాస్పిటలులోను, నూజివీడు హాస్పిటలులోను వైద్యము చేయుచున్నారు.

యోగానుభవముల గూర్చి ప్రసంగం

మదనపల్లి, నవంబరు 20:

శ్రీ ఓరుగంటి నరసింహ యోగిగారు (21 వ తేది) మంగళవారమునాడు సాయంత్రము ఆరుగంటలకు ఆంధ్రపత్రికా కార్యాలయములో తమ యోగానుభవములను గురించి ఉపన్యసిస్తారు.

మద్రాసు కార్పరేషను

మద్రాసు, నవంబరు 20: మద్రాసులో స్త్రీల కళాశాలను స్థాపించ 10 లక్షల రూపాయలు విరాళమొసగ వాగ్దానమొసగిన బాస్టరు వి. యల్. ఎతిరాజులుగారిని అభినందించి సన్మానపత్రం సమర్పింపవలయునను తీర్మానంపై చర్చపట్టగా కార్పరేషను ప్రత్యేక సమావేశాన్ని జరుపవలెనని 15 మంది కౌన్సిలు మేయరుగారికి రిక్విజిషను పంపిరి.

మేయరుగారు అస్వస్థకల్లు న్యాయంహోలో చేరిరి. అందుచే కొత్తమేయరు ఎన్నిక 22 వ తేదీన జరుగువరకు వైస్ మేయరు పి. భాగ్యలక్ష్మిగారు మేయరు జరుపవలసిన పనులన్నియు జరిపెదరు

45 కొత్త కుప్పబడుపు నిర్మించుటకై కార్పొరేషను టాక్సీలను పైనున్న కమిటీవారు నిన్నటి సమావేశములో రూ 82 వేల రూపాయలు ఆమోదించిరి.

మేయరు ఎన్నిక

మదనపల్లి మేయరు ఎన్నికనుగూర్చిన బ్రాహ్మణేతర కౌన్సిలరులసభ నేడు జరుగును. బ్రాహ్మణేతరసభ్యులంతా ఏకగ్రీవంగా ఒక అభ్యర్థిని ఎంచుకొనినచో వారికే తమ వోటు యిచ్చుటకును, లేనంటే టి కోదండరామ మొదలియారుకి యిచ్చుటకును యూరోపియను సభ్యులు నిశ్చయించిరి.

కోర్టుధిక్కార నేరానికి జరిమానా

చెన్నపురి, నవంబరు 20: శ్రీ యజ్ఞేశ్వరశాస్త్రి అను అతను కాకినాడ డిస్ట్రిక్టు మున్సిఫ్ ఇచ్చిన తీర్పుపందర్భమున దూషణ పూర్వకంగా జాబు వ్రాసి కోర్టు ధిక్కార నేరము చేసినందుకుగాను ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ క్రాక్కుగారలు అతని కేసును విచారించి అతనికి రూ 200/ జరిమానా విధించిరి. జరిమానా ఇవ్వనిచో ఒకనెల విడిఖైదు.

పండిత శుక్లగారు

మధ్య పరగణాల మాజీప్రధాని పండిత రవిశంకర శుక్లగారు ప్రస్తుతం డిటెన్యూగ మద్రాసు జనరలు హాస్పిటలులో చికిత్స పొందుచున్నారు. వీరు ఈ నెల 22 వ తేదీన మధ్యపరగణాలకు వీడుకొనబడెదరు.

బియ్యంపంట తగ్గును

పరిపుంట పరిస్థితులు సూచనలగూర్చి రివెన్యూబోర్డువారు ప్రకటించిరి:—మధ్య పడమర జిల్లాలలో తొలిపంట కోతలు ముగియుచున్నవి. నీరు తక్కువయినందున పంట మామూలుకన్న తక్కువయుండును.

అక్టోబరు వానలవలన పెద్దపంట కృష్ణా గోదావరి డెల్టాలందును, పుసుపు జాన్పుల నలన తిరుచునాపల్లియందు, వానలేక విశాఖపట్నంలో సంపంట కన్నను. ఇతర చోట్ల పంట సంతృప్తికరంగా నుండి.

తోపు ధరలు రెండోరకం ముప్పు నవంబరు 11 బందరులో 5-13-0, ఏలూరు తిన్న వెల్లిలో 5-11-0, మధురలో 5-8 0, రాజమండ్రి 5-7-0, కాకినాడ 5-4 0, బెజవాడ, వేలూరు 5, నాగపట్నం, కుంభకోణం 4-15-0. గడచిన నెల యివే ధరలు.

నేషనల్ సేవింగ్స్ పక్షం



ఆదా చేసుకొనడమే

డిసెంబరు 1 వ తేదీ మొదలు 15 వ తేదీవరకు గల పక్షంలో కోట్లకొలది జనులు కూడికచేసి, ప్రభుత్వ ఋణములలో పెట్టుబడి పెట్టి తెలివితేటలుగా తమ భవిష్యత్తుప్లానులను సుకరం చేసుకుంటారు. సౌభాగ్యానికి మార్గం చేసుకుంటున్నారా?—యుద్ధానంతరం మీ పిల్లలకోసం. ఇంకుకు ప్రారంభం చెయ్యడానికి తగిన సమయం సేవింగ్స్ పక్షము.

ఒక్క చూపులో తెలిసే గవర్నమెంటు సెక్యూరిటీలు యివి

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు

50రూ.లవరకూకొని 3 సంవత్సరాలతరువాత రెట్టింపుగా మార్చుకోవచ్చు.
ప్రతి 10 రూ. లకు 12 సంవత్సరాల తర్వాత 15 రూ.లు వచ్చును. అంటే నూటికి 4 1/6 రూ. వడ్డీ అన్నమాట.
ఆదాయపు పన్ను లేదు.
ప్రభుత్వ అనుమతిగల ఏతెంబులవద్దగాని, సేవింగ్స్ బ్యూరోలలోగాని, పోస్టాఫీసులలోగాని కొనవచ్చును.

బిట్టరీ లాస్
ఎంత దనమైనాపెట్టి కొనవచ్చు. 1957 లో మీసొమ్ము వాపసుయ్యబడును. నూటికి రు 3 ఆ వడ్డీ.
అవసరమయితే అమ్ముకోడానికయినా నుంటాను.
ఇంపీరియల్ బ్యాంకువారి బ్రాంచి వద్దగాని, గవర్నమెంటు ట్రెజరీవద్దగాని, సబ్ ట్రెజరీవద్దగాని దంపాజ్జులు తీసుకోబడును

కూడికకు ఇదేసమయము.

ఇండియా ప్రభుత్వపు ఆర్థికశాఖవారి ప్రకటన AAA1249TG

ఈస్ట్రన్ రెమిడీస్ (బెంగాల్)

పరిశుద్ధమైన ఆయుర్వేదౌషధములను తయారుచేయువారు.

EASTERN REMEDIES CALCUTTA-MADRAS

చ్యవనప్రాశ (కాల్షియం చేర్చబడినది): విటమినులు కలిగియున్న టానిక్ ఔషధము, ఆహారము, నరముల దౌర్బల్యాను, దగ్గు, జలుబు, ఉబ్బసము, సుండెజబ్బులు, వృద్ధాప్య బలహీనతను నయముచేయును. దీనిని క్రమముగా ఉపయోగించిన బిడ్డలకు కాల్షియం లోపము లేకుండ తీరును. 16 తులములు రు. 1-10-0 లు. శేరు 1-కి (64 తులములు) రు. 6/8 లు.

మకరధ్వజ (బంగారము చేర్చినది): శరీరస్థితిని చక్కబరచును, ఆయుర్వృద్ధినిచ్చును, మనుజుని సౌమ్యవముగా చేయును, రోగములు, వయో దౌర్బల్యమును పాంద్రోలి శక్తినిచ్చును. పరియను అనుపానములతో సేవించిన ఈ సుప్రసిద్ధౌషధము దాదాపు అన్ని రోగములను కదుర్చ శక్తికలది. తులము 1-కి రు 6 లు, 28 మోతాదులు రు 1-8-0 లు.

కలకత్తా ఆఫీసు:- 143, బి. కె. మైత్రారోడ్డు, బార్నగోర్, కలకత్తా.

మద్రాసు కేంద్రము:- 17-సి, బ్రాడ్వే, జి. టి. మద్రాసు.

ఆంధ్రజిల్లాలకు సోల్ యేజంటు:
చల్లపల్లి కృష్ణమూర్తిగారు, బెజవాడ.
స్టాకిస్టు:—చిత్తరంజన్ స్టోర్సు, రేపల్లె. యి. వెంకటస్వామి, భీమవరం.
ప్రతినిధులు లేనిచోట్ల ఏజంట్లు కావలెను.

భరతఖండ పునర్నిర్మాణ సమయంలో

ప్రధాన శక్తి



భరతఖండమందలి వ్యవసాయ క్షేత్రములలోను, పరిశ్రమాగారములలోను అధికోత్పత్తి కావలసినయెడల, యెక్కువ శక్తిని అతి సున్నితముగ వుపయోగించవలెను.

ఉక్కు, రైతునకు చక్కని వ్యవసాయపు పనిముట్లను, విద్యుచ్ఛక్తిని కానిపోవుట కుపయోగించు స్తంభములను, నీటి ఆవిరి వల్ల పనిచేయు యంత్రముల బాయిలర్లను తయారుచేయుటకు అత్యవసరమైన లోహము. ఉక్కు లేనిదే, ఆధునిక యంత్ర శక్తిని వుత్పత్తి చేయు యేయెక్క యంత్రమునైనను తయారుచేయుటకు సాధ్యము కాదు. హిందుస్థానము యొక్క ప్రధాన చరకశక్తి యగు ఎద్దును, ఉక్కుతోనయిన సాధనము లున్నప్పుడు నాగలి, బండి, గానుగలకు చక్కగను, శీఘ్రముగను కట్టనగును.

ఉక్కుతోనయిన కడుళ్ళు, అచ్చులు లేనిచో, స్త్రీలు రాట్నములు, తిరగళ్లలో చక్కని శక్తి సామర్థ్యము లుపయోగించి పని నిర్వహింపలేరు.

భరతఖండ పునర్నిర్మాణ సమయాన స్వయం పోషక శక్తిగల పల్లెటూళ్లకు ప్రాశస్త్యము కలిగినను, పరిశ్రమాగారములు గల వుపనగరములతో శోభయుమాసములగు పట్టణములదే ప్రాధాన్యత చేకూరినను, ఉక్కు ప్రధానోపయోగ వస్తు దగు ననుట శతస్సిద్ధము.

ఉక్కుపట్ల విశ్వాసం

TATA and KOB

టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ, లిమిటెడ్ మరియు స్టీల్ బ్రదర్స్ రిసెర్చ్ ఆఫ్ బెంగాల్, లిమిటెడ్ వారిచే ప్రచురింపబడినది.

రాష్ట్రవార్తలు
(మావిలేఖరుల వద్దనుండి)

భట్టిప్రోలు

రేపల్లెతాలూకా చేతి పారిశ్రామిక సంఘ కార్యనిర్వాహకవర్గము వారు నిన్న (14 నవంబరు) సమావేశమైనారు.

నూలువ్యాపారములో భాగస్తులుగా ఉన్న కోటాహోల్డర్లనూ కన్‌సైనీలనూ తొలగించి టోకు చిల్లర వ్యాపారస్తులను మాత్రము ఉంచి ప్రస్తుతము నూలు వ్యాపారములో ప్రత్యేకించిన 15 రూ లాభాన్ని 10 రూ తగ్గించవలసింది అని కోరుతూ బొంబాయి టెక్‌స్టయిల్ కమీషనరుగారికి తెలియజేసినారు.

పెద్ద పెద్ద చేనేత కేంద్రాలు ఉన్న ప్రాంతాలలో నూలు లైసెన్సులు లేని వారికి కొత్తగా లైసెన్సులు యివ్వమని రాష్ట్రీయ టెక్‌స్టయిల్ కమీషనరును కోరినారు. కేంద్ర ప్రభుత్వమువారు అన్ని రకాల మిల్లు బట్టలకున్నూ ధరలు తగ్గించి చేనేతకు అవసరమైన నన్నూర్లకు ధరలు తగ్గించలేదు, పైగా పెంచినారు. అందువల్ల చేనేత పరిశ్రమకు తీరని నష్టము వస్తున్నది. కాబట్టి పత్తిధరను అనుసరించి నూలు ధరను నిర్ణయించవలసినదిగా కేంద్ర ప్రభుత్వమువారిని కోరినారు.

1942 సం॥ నుంచీ ప్రతి రైలుస్టేషన్ లోనూ రోజుకు 25 మణుగులు బుక్కింగ్ చేస్తూఉన్నారు. కిందటి సెలవంచీ వారానికి రెండుపర్యాయములే బుక్కింగ్ చేయమన్నారు. అదిన్నీ 15 మణుగులకన్నా ఎక్కువ బుక్కింగ్ చేయరాదుఅనిన్నీ ప్రతిస్టేషన్‌కున్నూ ఉత్తరువులు చేసినారు. ఇందువల్ల వ్యాపారము స్తంభించిపోతుంది. కాబట్టి ఈ ఉత్తరువు రద్దు చేయించవలసినదిగా యం. యస్. యం. రైల్వే కంపెనీవారిని కోరినారు.

బందారులంక

కోనసీమ చేనేత పారిశ్రామిక సంఘం వారు 17 వ తేదీన సమావేశము అయినారు. వివిధ గ్రామములనుంచిన్నీ 23 సభ్యులు వచ్చినారు. పరిశ్రమ అభివృద్ధి చేసే మార్గాలనుగురించి యోజించినారు.

బెజవాడ

చెన్నాబత్తుని చేనేత పారిశ్రామిక సంఘముకరపున ఈ॥ దివారు ఢిల్లీకి రాయబారము వెళ్లినారు. 1; దాసర్ల రమాకాంతరావు 2. ప్రగడకోటయ్య 3. కాసిన బసవరాజు 4 ఇనమర్ల. వీరభద్రరావు 5. భట్టా కుమారస్వామి 6. ప్రగడ బాలవాగు 6 జొన్నాదుల వెంకటేశ్వర్లు 8 దాసర్ల నాగేశ్వరరావు 9 ఆకురాతి చలమయ్య 10. ఉడతా వీరాస్వామి - వీరు ఇండస్ట్రీస్ మెంబరు అజాజులాహక్ గారితో నూ ప్లానింగ్ మెంబరు శ్రీ ఏ. ఆర్ దలాయతుగారితోనూ మాట్లాడుతారు.

చీరాల

మిల్లుబట్టలు అమ్మేవారు తమకొట్లలో చేనేతబట్టలనుకూడా పెట్టుకొని కేవలం చేనేత బట్టలు అమ్మే వర్తకులతో పోటీచేస్తూ ఉన్నారు. అందువల్ల మిల్లుగడ్డలు అమ్మేవారు చేనేతబట్టలు అమ్ముకుండా చేయించవలసిందని చేనేత గుడ్డల వర్తకులు సభచేసి మద్రాసు టెక్‌స్టయిల్ కమీషనరుగారికి తెలియజేసినారు.

చేనేతవస్త్ర వర్తకులు ఉత్పత్తిదారుల దగ్గిర క్రయముచేసిన ధర తరవాత వారు విక్రయించేధర రెండుగడ్డలూ ఒకచోటనే చూపి చమన్న అడ్డరు ప్రకారము చేయడము అసాధ్యమనీ ఆ ఉత్తరువును తొలగించమనిన్నీ కూడ మద్రాస్ టెక్‌స్టయిల్ కమీషనరుకు తెలియజేసినారు.

నిన్న ఉదయం పేరాలలో పంచాయతీ బోర్డుకద్ద రెండు ప్రయివేటుకొట్లు దీకొనినవి. కాని రెండు కొట్లలో లోపల ఉన్నవారికి ఏమీ అపాయము జరుగలేదు. కొట్లకు కొద్దిగా దెబ్బ తగిలినది. ఒక కారు డ్రయివరును అజాగ్రత్తగాను నిర్లక్ష్యముగాను కారు నడిపినాడనే నేరమ్రీంద అరెస్టుచేసి జామీనుమీద విడుదల చేసినారు.

ధవళేశ్వరము

ఈఊరిలో గాంధీజీ విగ్రహాన్ని ప్రతిష్ఠచేసినారు. డాక్టరు పాలకోడేటి గురుమూర్తిగారు మొదలైన పెద్దలు పాల్గొన్నారు.

బందరు

ఈ గ్రామము హిందూకళాశాలలో హిందీ నేర్చుకొనే విద్యార్థులు అనేకమంది ఉన్నారు. కాని హిందీచెప్పే ఉపాధ్యాయులు లేరు. కాబట్టి ఆ కొరతను తీర్చవలసిందని విద్యార్థి కాంగ్రెసు సంఘమువారు కోరుతున్నారు.

పిఠాపురం

ఇక్కడ బియ్యముతోపాటు రాగులున్నూ చేనిగ్రుడుకొణములలో అమ్ముతూ వున్నారు. పాటక జనము ముప్పాతిక బియ్యముకొనుక్కోలేకపోవలెను, రాగులు మధ్యిపోయి పొట్టుతో నూరాళ్లతో నూ ఉంటూ ఉన్నవి. ఆరుగురు పాటకజనము ఆహారానికి యిబ్బంది పడుతూవుంది.

అనంతపురం ధాన్యం స్థితి

అనంతపురం, నవంబరు 19: గవర్నమెంటు అడ్వయిజరు ప్రీవిట్లి దొర నిన్న యిక్కడికి వచ్చినారు. హోల్‌సేల్ కో-ఆపరేటివ్ స్టోర్సు పబ్లిక్ సర్వెంట్సు సొసయిటి లిమిటెడ్ దుకాణము జిల్లా కో-ఆపరేటివ్ బాంకు మొదలైన సంస్థలను జిల్లాకలెక్టరును కో-ఆపరేటివ్ డిప్యూటి రిజిస్ట్రారును వెంటపెట్టుకొని చూచినారు.

హోల్‌సేల్ సొసైటి అధ్యక్షులు మల్లిరెడ్డిగారు (ఎం ఏ బి. యల్) జిల్లాలో ధాన్యపుస్థితి గురించి ఈ విధముగా చెప్పినారు "ఇటీవరకు 26 లక్షల రూపాయల కిమ్మతుచేసే 11500 టన్నుల బియ్యాను తెప్పించవలసి అయినది. ఇప్పుడు 26 వేల మూటల బియ్యము దిగుమతి అయింది. 2000 మూటల స్థానిక బియ్యమున్నూ 39 వేల మణుగుల జొన్నలు మొదలయిన ధాన్యములున్నూ నిలువ ఉన్నవి. ఇవిగాకుండా సరఫరా నిష్టంగులలో 25 వేల మూటల ధాన్యముకూడ ఉంది. ఈ సారి ధాన్యముస్థితి తృప్తిగా ఉన్నప్పటికన్నీ ఇతర వస్తు విక్రయసహకార హోల్‌సేల్ సొసైటీకి ఇవ్వవలసినదనిన్నీ రెడ్డిగారు కోరినారు.

అనంతపురము పరిస్థితులకు అడ్వయిజరుగారు సంతోషము కలడిచినారు.

చీరాలలో కూరలకరువు

బియ్యానికి ఇబ్బంది

నవంబరు 15: ఈ వూరిలో అన్నికూరలు చాలా విపరీతధరలకు అమ్ముతున్నారు. కూరకాయలు సరాసరి అయిదు అణాలు నాలుగు అణాలు అమ్ముతున్నారు. సరాసరి ధరలు తక్కువగూరలేదు బంగాళాదుంపలు మాత్రము చీరాల మార్కెట్టులో కంట్రోలు రేటుకు అనగా సరాసరి 0-7-0 లకు అమ్ముతున్నారు.

బియ్యం కిరువు

ఈ వూరిలో అనధికార రేషనింగు ప్రవేశపెట్టిన మొదటివారంలో బియ్యం సరిగా అందినవి కాని దగ్గిలానుండి బియ్యం ప్రజలకు సరిగా అందడములేదు. ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. నాలుగు మిల్లులకు ఒకమిల్లే పనిచేస్తూన్నది కారణం ధాన్యం సప్లయిలేదు యిప్పటికి ఘనూకు సెలనుండి సభ్యమతరగతివారు బలహీనులు బియ్యమునకు శ్రమపడుచున్నారు.

కట్టెలధరలు

జిల్లా కలెక్టరు కట్టెలకు కంట్రోలు చేట్లు దేశరక్షణ చట్టముక్రింద అమలు పరచిన లగాయతు కట్టెలు దొరకడము లేదు. ప్రజలు యిబ్బంది పడుతున్నారు. మొత్తముమీద చీరాల పేరాలల్లో ప్రజాజీవితము దుర్లభముగా యున్నది. చీరాల పేరాల్లో పాలు శేరు 1 కి 0-8-0 నుండి 0-12-0 వరకు అమ్ముతున్నారు.

దొంగలఅరెస్టు

నిన్నరాత్రి పేరాలలో 8 గురు ఒకచోట తారుమారుమండిరి. వారిని వీటుకు వెళ్లిన పోలీసుభటులు అనుమానించి పట్టుకొని స్టేషనుకు తీసుకొని పోయి సోదా చేయగా వారివద్ద ఒక తాళపు చెవులగుత్తి కన్నము వేయుటకు కలయు పరికరములు చిక్కినవట. అంతట అముగ్గురిని పోలీసువారు అరెస్టుచేసి బాపట్ల సబ్ జయిలుకు రిమాండ్ పంపిరి. పోలీసువారు ఈకేసును యింకను దర్యాప్తు గావించుచున్నారు.

బ్యారన్లకు కిరసిన్

ఈ తాలూకాలో సుమారు 1200 బారన్లున్నవి. గత సంవత్సరంగూడా మనం సీజను ప్రారంభమైనతర్వాత ప్రయత్నించాం. రైతుకిచ్చే సీసాకై, ప్రతిబ్యారూ ఏజంటువద్దకు వెళ్లవలసివచ్చుటల్ల, బహుశ్రమగుంది మాత్రమే ఈ సౌకర్యాన్ని పొందగల్గాను. చాలామందికి దొరకక అనేక అకస్థులపాలయ్యారు.

సీజను సమీపిస్తూవుంది. ఈ సంవత్సరమైనా ముందే మేల్కొనకపోతే, గత సంవత్సర పరిస్థితులే తిరిగి ప్రత్యక్షమౌతాయి కావున రైతులు, రైతుసంఘాలు, ప్రతిరైతుకు 4 గ్యాలన్లు ఒకేసారిగాగాని, లేక దఫాలవారీగాగాని, స్థానిక కో-ఆపరేటివ్ స్టోర్సు, లేక డీలర్ల ద్వారాగాని సప్లయి చేయించవలసిందని, యిప్పటినుండే తీవ్రాందోళన సాగించాలని కోరుచున్నాను.

జి. సిద్దయ్య,
కార్యదర్శి, బాపట్ల తా॥ రైతుసంఘం.

అనంతపురం కో ఆపరేటివు బ్యాంకు

అనంతపురం, నవంబరు 15: అనంతపురం జిల్లా కో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకుకు శ్రీ మూలా నారాయణస్వామిగారిని అధ్యక్షులుగాను, శ్రీ యం. మల్లిరెడ్డి యం. ఎ. బి. యల్. గారిని ఉపాధ్యక్షులుగాను ఎన్నుకొనిరి. శ్రీ లేపాక్షి, వెంకటనారాయణప్పగారొక డైరెక్టరుగా ఎన్నుకోబడిరి. బ్యాంకు పనులన్నీ చక్కగాలేవని తెలుపుమా గడచిన నెలలో ప్రభుత్వమువారు సూపర్ సెషన్ నోటీసు జారీచేసి యుండిరి.

'మనం ప్రపంచ పౌరులమనుకోవాలి'

మైసూరులో శ్రీ సాంబమూర్తిగారి ప్రసంగం

మైసూరు, నవంబరు 19: 'మీరు ఈ సంస్థానపు పౌరులు మాత్రమే అనుకోరాదు భారతదేశపు పౌరులుగా, ఆమాటకొస్తే స్వతంత్రదేశాల ప్రపంచ సమాఖ్య యొక్క పౌరులుగా ఎంచుకోవాలి' అని మదరాసు శాసనసభ మాజీ స్పీకరు శ్రీ బులుసు సాంబమూర్తిగారు మైసూరు సంస్థానపు ప్రజాప్రతినిధ్య శాసన సభలోని కాంగ్రెసు పక్షస్థుల సభలో మాట్లాడుతూ మైసూరు ప్రజలను హెచ్చరించారు.

స్వతంత్రదేశాల ప్రపంచ సమాఖ్య ఏర్పడి తీరవలసిందనీ, ఆ సమాఖ్యలో భారతదేశము అన్ని దేశాలతో సమానమైన పాయలో, తన స్థానం వహించడం తప్పనిసరనీ, ఆవిధంగా భారతదేశం స్వతంత్రంకావడం రూఢి అని శ్రీ సాంబమూర్తిగారు సెలవిచ్చారు

మనదేశప్రజల ఆరోగ్యవిషయమై మాట్లాడుతూ, ఆహారపుకొరతను గురించీ, అందువల్లకలిగే అనర్థాలనుగురించీ చెప్పి యుద్ధానంతర సంవత్సరాలలో భారతదేశానికి పట్టనున్న దురవస్థలకు ముందుగానే జాతీయ ఆర్థికవిధానాన్ని పునర్నిర్మాణంచేసుకోవాలనీ హెచ్చరించారు.

ఓట్లు ఇచ్చేసందర్భంలో కాంగ్రెస్ దేనికొరకైతే పోరాడుచున్నదో ఆ ప్రపంచ ప్రజాస్వామ్యంలో పాల్గొనేదుకు ఆబిడ్డలు ఇస్తున్నామనే విషయాన్ని మనస్సులో ఉంచుకోవాలని శ్రీ సాంబమూర్తిగారు హెచ్చరించారు.

కొత్తధాన్యం: రైతుల విధులు

తెనాలి, నవం 17: జనాబ్ అమీర్ హుసేన్ సాహెబుగారు తెనాలి రేషనింగ్ ఆఫీసరు. వీరు అయితా నగరము బహిరంగసభలో కొత్తధాన్యము విషయమైమాట్లాడినారు. ఇదివరకు మాదిరిగా కోతల సమయములో కూలీలూ నౌకరులూ కుప్పకట్టల నివ్వకూడదు అనీ కుప్పనూర్చిడి రేషనింగ్ ఆఫీసరు అనుమతి పొందకుండా చేయరాదు అనీ రైతు తన కుటుంబానికి సరిపోయే ధాన్యాన్ని ఉంచుకొని మిగతా ధాన్యం అంతా కంట్రోలు ధరకు గవర్నమెంటువారికి ఇచ్చివేయవలెను అని తెలియజెప్పినారు.

11 వ ఆంధ్రమెడికల్ కాన్ఫరెన్సు

కాకినాడలో 25 వ తేది జరుగును

కాకినాడ, నవంబరు 15: డా॥ పాలకోడేటి గురుమూర్తిగారి అధ్యక్షతక్రింద 11 వ ఆంధ్రమెడికలు కాన్ఫరెన్సు కాకినాడలో యీ నెల 25,26 తారీఖులలో జరుపబడును. ఆంధ్రవిశ్వవిద్యాలయోపాధ్యక్షులు డా॥ సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు కాన్ఫరెన్సు ప్రారంభోత్సవము జరుపుటకున్నూ, వైద్యప్రదర్శన ప్రారంభోత్సవము జరుపుటకు డా॥ టి. యస్. తిరుమూర్తిగారున్నూ దయతో అంగీకరించిరి. సైంటిఫిక్ సెక్షన్ సమావేశము రెడ్డి సెంటు కల్నల్ టి. యస్. శాస్త్రిగారి అధ్యక్షతక్రింద జరుగును.

పంజాబునుంచి మద్రాసుకు బియ్యం సప్లయి

లాహోరు, నవంబరు 18: పంజాబు రాష్ట్రమునుంచి మద్రాసు రాజధానిలోని బియ్యం కొరకు ప్రాంతాలకు బియ్యం సప్లయి చేయబడుచున్నదని ఇటీవల ప్రభుత్వాధికారుల ద్వారా తెలియుచున్నది. ఇటీవల కొత్తగా మలయాళం విశాఖపట్టణం జిల్లాలకు 12 వేల బస్తాల బియ్యం స్పెషలు రైలుమీద రవాణాచేయబడింది. ఇదివరకుకంటె యిప్పుడు పంజాబులో బియ్యంధర తగ్గియున్నది. ఒక కనిష్ఠధర ప్రమాణము ఢిల్లీలో జరుగబోవు ఆహార నియంత్రణ మహాసభలో నిర్ణయింపబడును.

పంచాయితీ కోర్టు

తుకోర్టు మెంబర్లు పన్నెండుమందిలో నూ పదకొండుమందికి గడువు కిందటి ఫిబ్రవరిమాసములోనే అయిపోయింది. తిరిగి ఎన్నికలకు రెనిమ్యూ వారి ఉత్తరువులేక పోయినందున కోర్టుమూసివేసినట్లే అయిపోయింది.

పర్కోర్సస్టిరివారి యూనియన్

చామర్లకోట డెక్కన్ షుగర్ అండ్ ఆబ్కారీ ఫాక్టరీకార్మికుల యూనియన్ జనరల్ బాడీ సమావేశము శ్రీ వై. బాపన్న బి. ఏ. గారి అధ్యక్షతక్రింద కడచిన వేదీని జరిగెను. శ్రీ ఎమ్. వెంకట్రావుగారు యూనియన్ వైస్‌ప్రసిడెంటుగా ఎన్నుకోబడిరి. 11 మంది వర్కర్లు కార్యనిర్వాహకవర్గమును కన్నుకోబడిరి.

నెరసిన వెంట్రుకలు

రంగులు వాడవద్దు. మా వాసననూనె వాడి నెరసిన మీ వెంట్రుకలను 60 ఏండ్ల వరకు నల్లపడునట్లుచేసికొనుడు. మీకంటి మాపుగూడ బాగుపడును. తలనొప్పి నయమగును. తల కొంచెంగా నెరిస్తే రు 2-8, యింకా కొంచెం యెక్కువగా నెరిస్తే రు 3-8, తలంతా నెరిస్తే రు 5 లు బుడ్డికొనుడు. మా నూనె పనిచేయకపోతే ఖరీదు రెండింతలు డబ్బు వాపసుచేస్తాం.

Vaidyaraj AKHIL KISHORE RAM, No. 34, P. O. Katrisarai (Gaya).

కార్నిక్స్ ఏగ్ మిక్శ్చర్

మలేరియా, యింఫ్లూయంజా యితర జ్వరములకు దివ్యమైన చికిత్స.

ఇండో-బాం.

సమస్తమైన బాధలకు, నొప్పులకు వెంటనే గుణమిచ్చును.

కార్నిక్ బాలామృత్

బిడ్డలకు మంచి టానిక్. కొద్దిరోజుల్లో ఆరోగ్యం పెంపొందించును. ఖరీదు రు 1/- డెజన్ రు 8/-

KARNIK BROS, BOMBAY 4.

మందులు కొనేటప్పుడు

ఇవి జ్ఞాపకం వుంచుకోండి

1. కంట్రోలుధరలకు మందులు అమ్ముపాపులన్నింటిలోనూ మందుల ధరపట్టిక వుంటుంది. దానిని షాపు యజమాని అందరికీ స్పష్టంగా కనిపించేటట్టు వుంచాలి. ఈ పట్టికను స్థానికమందుల కంట్రోలు అధికారులు యిచ్చినది. మందుల కంట్రోలుధరలు యాక్టు ఇరులో వుంటాయి.
2. కంట్రోలుప్రకారం మందులు గరిష్ఠధరల పట్టికను చూపమని అడగండి. ఆపట్టిక తాజాపట్టిక అవునోకాదో పరిశీలించండి. కంట్రోలును మొట్టమొదట అమలుజరిపిన తరువాత చాలామందులధరలు తగినంతగా తగ్గించబడినవి. తరువాత అధికారులు విడుదలచేసిన సవరణధరల పట్టికలు షాపు యజమానులకు పంపబడినవి. మీరు చూపబడిన పట్టిక ప్రభుత్వపు సవరణధరలు లేనిదైతే, అది తాజాపట్టిక కాదన్నమాట. అప్పుడు ఆషాపు యజమాని డ్రగ్స్ కంట్రోల్ ఉత్తరవుక్రింద నేరం చేస్తున్నాడు.
3. ధరలపట్టికలో ఒక ఇండెక్సువుంటుంది. స్థానిక అధికారులజాబితా వుంటుంది. షాపుయజమాని అదనంగా ధరలు పుచ్చుకోడానికి అనుమతి నబడిన మందుల జాబితా వుంటుంది.

ఎల్లప్పుడు ధరల పట్టికను చూడండి.

మా మద్రాసు బ్రాంచి అడ్రెసులో మార్పును గమనింపుడు.

లక్ష్మి యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు : లాహోర్.

విశ్వాసమును పురిగొల్పు అంకెలు

1943 లో క్రొత్త వ్యాపారము 2 కోట్ల 20 లక్షలకు పైగా.

(గత సాలులోకంటె దాదాపు ఒకకోటి హెచ్చింది.)

అమలులో నున్న వ్యాపారం 10-1/4 కోట్లుపైగా
మొత్తం ఆస్తులు „ 2-1/2 „
జీవిత ఫండ్ „ 2-1/3 „

ఇండియా అంతటా బ్రాంచీలు కలవు.

మా ఎక్స్‌పాన్షన్ స్కీము గురించి వివరాలు తెలుసుకోండి.

సి. ఆర్. శేషన్, ఎం. ఏ., బ్రాంచిమేనేజరు:

లక్ష్మి యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

4/105, ఆర్మీనియన్ వీధి, మదరాసు.

బట్టలుతుకుట సులభపర్చడమైనది

స్వస్తిక్ 777 గుడ్డలసబ్బుతో బట్టలు తెల్లగా వుతుకుట సులభం, శీఘ్రము. పొడుపుకడ్డీలుగాను, క్యూబులుగాను, ట్విన్సుగాను ప్రతిచోట దొరకును.



స్వస్తిక్ 777 వాషింగు సోపు

సేల్సుడిపో: 158, బి. బ్రాడ్వే, జి. టి. మదరాసు.

FRUTICO EYE DROPS
CURES EYE TROUBLES

- కళ్లను శుభ్రపరచును.
- దృష్టిని గుణపరచును.
- కన్నుల యెరుపును తగ్గించును.
- తలనొప్పి మాన్పును.

పి॥ రు. 2-7-0. పో. బా. 543, బొంబాయి.

యేజంట్లు:
సౌత్ యిండియా ఏజన్సీస్,
117, ఆర్మీనియన్ స్ట్రీట్, మదరాసు.

భేతవార్కు డైమండ్ వర్క్స్
ఇన్నిస వజ్రములు
ఉన్నతమైన తయారీపు.
యజమానులు:
చెన్నై రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి

ట్రేడ్ మార్కులు
కొత్త ఆకృతికారం గివన్న మెంటు రెజిస్ట్రేషన్ వివరాలు ఉచితం.
గవర్నమెంటు రిజిస్టర్డు ఏజంటు
ఎల్.ఆర్.స్వామి పెద్ద పేట్ల వీధి తిరుచినాపల్లి.

వారక్కడ ఉన్నారు

ఒక్కడే ముందుకు వెళ్లాడు

హిస్సార్ జిల్లాలో సమ్రగామము తాలూకా జాట్ ముస్లిము అయిన సిపాయ్ తాజ్ మహమ్మద్ ఇతనితోటి సిపాయి కోసం ప్రాణత్యాగంచేశాడు. బర్మాలో అతడు వున్న సైనికదళం జపానువారిపై "మిరపు వేగంతో, తుపాకి కన్నుతో" ముట్టడి చేసింది. శత్రువుల మరతుపాకి కాల్పులవలన అతను వున్నదళం చాలా ప్రమాదపడింది. శత్రువునకు అతను 25 గజాల దూరంలో మాత్రం వున్నాడు. అతని ప్రక్కన నాయకుడు, మరొక సైనికుడు మాత్రం వున్నాడు. అతనికి తుంటిమీద, ముఖంమీద బలంగా గాయాలు తగిలినప్పటికీ ఒక శత్రుకందకంలోకి దుమికాడు. తన తుపాకి కత్తితో శత్రువులను దునుమాడుతూ, వీరనినాదం చేస్తూ వెళ్లాడు. తనదళపై మరొక జపాను స్థానం ఫిరంగి కాల్పులు చెయ్యడం చూచాడు. ఈ స్థానంపై ముట్టడి జరపడంలోనే ఇతడు మరణించాడు. అయితే, శత్రువులు పలాయనం చెయ్యకుండామాత్రం మరణించలేదు. ఇతడు మరణించినా ఇనుకీ ఐ. ఓ. ఎమ్. పతకం బహూకరించారు. ఇతడు 7 వ రాజపుట్ దళంలోనివాడు.

తన తోటివైనికుల కోసం వీరస్వర్గమలంకరించే గౌరవం కొద్ది మందికి మాత్రమే ప్రాప్తిస్తుంది. కాని, అటువంటి వారి సమీపంలో వున్నవారు తాము ఏదో గుణపాఠం నేర్చుకున్నట్లు భావిస్తారు. మీరు భారత సైన్యంలో ఏవిధంగా చేరాలనో మీ రిక్రూటింగు వుద్యోగి వివరాలు తెల్పుతాడు. 16

'జర్నలిస్టుల జీతాలలో భేదం పోవాలి'

తమిళనాడు పత్రికారచయితల సంఘ తీర్మానము

చెన్నపట్నం, నవంబరు 19: పత్రికా రచయితలుగా పనిచేసేవారి సమయమై అ. భా. ప. సం. సం. స్థాయిసంఘము వారు కూర్చొని తీర్మానము ఆకాశ మార్గముగా ఉన్నదంటూ తమిళనాడు పత్రికా రచయితల సమ్మేళన కార్యనిర్వాహకవర్గం నిన్న సాయంత్రం సమావేశమై తీర్మానించిరి.

సంఘాధ్యక్షుడగు హిందూ పత్రిక సహాయ సంపాదకుడు కె. పి. విశ్వనాథ అయ్యరుగారు సమావేశమునకు అధ్యక్షత వహించిరి.

ఈ దిగువ పేర్కొన్న అంశములను పురస్కరించుకొని సమ్మేళనము వారు అసమ్మతి తెలిపిరి.

(1) ఇంగ్లీషు పత్రికా రచయితలకు, దేశభాషా పత్రికా రచయితలకు ఇచ్చే జీతాలలో వ్యత్యాసం కల్పించటం. (2) దేశంలో అన్నిరకాల ఉద్యోగాల వారికి ఇస్తున్న కరవుభత్యం యుద్ధభత్యం ఇవ్వాలనే అవసరం గ్రహించకపోవటం. (3) చేసిన కొలువును బట్టి తగిన జీతపు గ్రేడ్లను, తదనుసారము హెచ్చింపును నిర్ణయించకుండుట. దేశభాషా పత్రికా విలేఖకులకు ఆంగ్లపత్రికా లేఖకులకు ఇచ్చే జీతాలలో లేని పోని భేదాలు కల్పిస్తూ చేసిన తీర్మాన భాగం ఉపసంహరించుకొని తమిళనాడు సమ్మేళనమువారి జీతాల ఉపసంఘపు నిర్ణయములనను సరించి మరొక తీర్మానం కావించవలసినదని అ. భా. స్థాయి సంఘము వారిని కోరుచు తీర్మానించిరి. ఈ సమ్మేళనం వార్షిక సమావేశము 1945 ఈస్టరు వారంలో కోయంబత్తూరులో జరపాలని నిశ్చయించారు.

ఆర్య శిక్షణాలయము

తక్షశిలలో 40 మందికి శిక్షణ ఏర్పాటులు

భారతప్రభుత్వ ఆర్యశాఖవారు సుప్రసిద్ధ ప్రాచీన నగరమగు తక్షశిలలో శిక్షణాలయము స్థాపించారు. తక్షశిల పంజాబులో రావల్పిండికి చేరువగా ఉంది. ఇటువంటి అధ్యయనశాల భారతదేశంలో ప్రారంభించటానికి ఇదే మొదలు. ఇంతవరకూ ఉత్సాహజనకంగా ఉంది.

40 మందికిపైగా పరిశోధన కావించే విద్యార్థులు వచ్చారు. అన్ని విశ్వవిద్యాలయములవారూ ఉన్నారు. అరవయి స్వదేశ సంస్థానాలనుంచివచ్చారు. పురపాలకసంఘములయొక్కయు, రాష్ట్రప్రభుత్వములయు ప్రదర్శనాలయములకు చెందినవారున్నారు. థీర్ దిబ్బ అనే మౌర్య, మౌర్య పూర్వ నగరము నత్రవ్వుట మొదలైన ఆర్యకృత్యమన్నిరకాలది సక్రమంగా నేర్చుకుంటున్నారు.

ఇటీవల మధ్య ప్రాచ్యము, యూరప్, అమెరికా మున్నగు దేశాలలో అవలంబించిన ఆధునిక శాస్త్రీయపద్ధతులను భారతీయ విద్యార్థులకు అలవరచే నిమిత్తమే ఈ బోధనాలయం పెట్టారు. ఈపద్ధతులు నేర్చికొని విద్యార్థులు భారతదేశంయొక్క మహిమయైన సంస్కృతీ సంపత్తి రక్షించుకొంటూ సువికసం చేయాలి:

ఆర్షకృత్యమే వృత్తిగా అవలంబింపదలచుకొన్నవారే ముఖ్యంగా శిక్షణాలయానికి వచ్చారు. దీనికి సంబంధించిన చరిత్రాధ్యయనం ముఖ్యంగా భారతదేశంలో ఆర్ష వివారణనుబట్టి ఉంది కనుక ఇందుకని వచ్చినవారూ ఉన్నారు. భారతీయ విశ్వవిద్యాలయాలతో ఈ సన్నిహిత సంపర్కం కుదుర్చుకొని విద్యావిస్తృతిలో ఆర్షశాఖసార్థకం పొల్గొనవచ్చును. శిక్షణ జరిగే సమయంలో మాధవరచిన వారు వెళ్ళి అభ్యసిస్తున్న విద్యార్థులను చూడవచ్చును.

మదరాసు రేడియో

నవంబరు 23 గురువారం

(వి. యు, యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 యన్. రాజరత్నం (వీణలు) మ॥ 1-0; సా॥ 5-30 టి. రామకృష్ణశాస్త్రి. 2-30 యస్. నరసింహులు. 3-0 హైస్కూలు పిల్లలకు తెలుగులో ప్రసారం. సా॥ 6-50; రా॥ 10 టి. వరదాచార్యులు (వీణ) 7-15 రా॥ 8-30 మైథిలీ నాగేశ్వరన్. 8-0 వరరుచి (తెలుగునాటకం)

మదరాసు 2. (60 98 మీటర్లు) ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 గ్రంథ పరిచయము. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 టి. వెంకట్రామ అయ్యంగారు (గోటువాద్యం) 6-0 ఏ. యస్ రామస్వామి అయ్యంగారు. రా॥ 8-15 పల్సులాకల్యాణం. రా॥ 10-0 రికార్డులు.

ఇంగ్లాండుకు అమెరికా అప్పు

500 కోట్ల డాలర్లు

అమెరికాలోని వాల్ స్ట్రీటు జర్నల్ యొక్క న్యూయార్కు సంచికలను సగం విలేఖరి యీ క్రింద రీతిగా వ్రాయుచున్నాడు.

ఇంగ్లాండుకు గల అంతర్జాతీయ బాకీ వ్యవహారాలను, లావాదేవీలను సమర్థించుకొని సంపాదించుకోగలందులకై అమెరికా ప్రభుత్వం ఇంగ్లాండుకు 500 కోట్ల డాలరులను అప్పుగా యివ్వడానికి ప్రయత్నిస్తోంది. యుద్ధం ముగియగానే నేనలు వగైరా బర్తరఫు అయిపోతాయి. యుద్ధ సమయంలో ఇంగ్లాండుకు అమెరికా ఎంత సహాయం చేస్తున్నదో అంత సహాయం యుద్ధం ముగిసి శాంతి ఏర్పడినప్పుడు కూడా ఇంగ్లాండుకు అమెరికా చేయవలసియున్నది. ఈ మిత్రరాజ్యాని అమెరికా తోడ్పడుట విధియైయున్నది.

అరువుకపులు సరతుమీద ఇంకనరకు 1200 కోట్ల డాలరులు కిమ్మతుగల సరకును ఇంగ్లాండుకు అమెరికా రవాణా చేసింది.

ఇప్పుడు ఇంగ్లండుకు అమెరికా ఇవ్వదలంచిన అప్పు మొత్తమును మంజూరు చేయుటకై ప్రెసిడెంటు రూజువెల్టుగారు అమెరికా శాసనసభలో జనవరి మాసంలో ఒక ప్రతిపాదన చేయవచ్చు.

ఫిలింపరిశ్రమ అభివృద్ధి

విదేశాలకు రాయబార వర్గం

ఫిలింప్రొడ్యూసర్ల రాయబారవర్గము విదేశాలకు బయలుదేరబోతూఉంది. విదేశాలలో ఫిలిం పరిశ్రమ ఎంతఅభివృద్ధి అయిందీ తెలుసుకొని మనదేశములో ఆయాపనులను చేయడానికి సాధ్యము అయ్యేదిన్నీ చూడ సంకల్పించుకొన్నారు. ఈ రాయబార వర్గము మన దేశములో స్వతంత్రముగా ఫిలిములు తయారుచేస్తున్న వారితరఫున బయలుదేరుతుంది. వీరు అమెరికా సంయుక్త రాష్ట్రాలలోనూ బ్రిటనులోనూ సంచారము చేయడమే కాకుండా రష్యాకుకూడా పోదలచినారు. ఈ నాడు రష్యాఫిలిము పరిశ్రమలో ప్రపంచానికి అంతటకీ అగ్రస్థానము ఆక్రమించింది. ఇప్పుడు అనుకొంటున్నపద్ధతి ప్రకారము ఈ రాయబారమువారు 1945 వ జనవరి మాసములో బయలుదేరవచ్చును. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో వారు ఆరు, ఎనిమిది వారాలు ఉంటారు. అక్కడ ముఖ్యమైన ఫిలిము ప్రొడ్యూసింగ్ కేంద్రాలను చూస్తారు. ఇంకా పెద్దపట్టణాలలోనూ చూసి ఫిలిము పరిశ్రమకు సాంకేతికముగానూ సాధారణముగానూ పనికి వచ్చే విషయాలను గురించి ఒక నివేదిక తయారుచేసి ఇండియా గవర్నమెంటువారికిన్నీ ఫిలిము సంఘము వారికిన్నీ పంపిస్తారు.

ఫిబ్రవరి మాసములో అమెరికా సంయుక్త రాష్ట్రములో మోషను పిక్చర్ ఇంజనీర్ల సమావేశము ప్రతి సంవత్సరమూ అవుతూ ఉంటుంది. ఆ సమావేశానికి ఈ రాయబారమువారు హాజరుకాదలచినా. ఈ పరిశ్రమకు సంబంధించిన్న పెద్దలను అందరినీ ఈ విధముగా సందర్శించడానికి సాధ్యము అవుతుంది. వారి వారి అభిప్రాయాలను పరస్పరము తెలుసుకొంటారు. ఉభయులకున్నూ అనుకూలముగా ఉండే పద్ధతులను గ్రహిస్తారు ఈ రాయబారవర్గములో నల్గురు సభ్యులు ఉండవలెను. వారికి ఈ ఫిలిము పరిశ్రమలో పదిహేను సంవత్సరాల అనుభవము అన్ని విషయాలలోనూ ఉండవలెను. ఈ రాయబారవర్గముతో ఒక టెక్నీషియన్ కూడా ఉండవలెను. ఆ టెక్నీషియన్ విదేశాలలో విద్యాభ్యాసము చేసినవాడుగా ఉండవలెను. అంతేకాదు. యుద్ధము రాక పూర్వము అమెరికా సంయుక్త రాష్ట్రాలను చూచినవాడుఉండవలెను.

ప్రపంచములో ఫిలిమ్రను విషయములో హిందూదేశము మూడోస్థానము ఆక్రమించింది. ఆర్థిక పరిశ్రమలలోఇది హిందూదేశములో ఎనిమిదో స్థానము ఆక్రమించింది

నవ్యసాహిత్య పరిషత్సభలు

తెనాలి, నవంబరు 14: తెనాలిలో డిశంబరు 23, 24 వ తేదీలలో శ్రీ కాటూరి వేంకటేశ్వరరావుగారి అధ్యక్షతను నవ్యసాహిత్య పరిషత్తు 10 వ సమావేశము జరుపుటకు ఆహ్వాన సంఘము ఏర్పాటుగాజరినది. అధ్యక్షులు శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ, బి ఎ.ఎల్.ఎల్. బి. ఉపాధ్యక్షులు. శ్రీ కొండముది శ్రీరాములు పంతులు బి. ఎ. బి. ఎల్. కడ్లమూడి కోటయ్య చౌదరి బి. ఎ. బి. ఎల్. వాశిరెడ్డి శివలింగ ప్రసాద్, కోటంరాజు కృష్ణారావుపంతులు బి. ఎ. బి. ఎల్. కార్యదర్శులు శ్రీ పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రి, బి ఎ. బి ఎల్. తన్నపనేని వెంకటరావు, ప్రభల చంద్రశేఖరశర్మ, పెనమర్తి కామేశ్వరరావు, నాటకశాఖకు శ్రీ నటకావతంస స్థానం నరసింహారావు, మాధవపెద్ది వెంకటరామయ్యగార్లు. సభలసందర్భంలో నాటక ప్రదర్శనాలు పెద్దల ఉపన్యాసాలు జరుగును.

పసిఫిక్కులో విజయం సులభంకాదు

యుద్ధగతి తలచినదానికన్న ఉధృతంగా వున్నది

షికాగో, నవంబరు 19 "నేడు భూమ్యాకాశ సముద్రములందు మన జయము బలాలు పసిఫిక్ సమరాన్ని 3 వేళ మైళ్లు పడమరకు విస్తరింపజేసినవి. నిరాటంకమన్నదాకన్న చేసు యుద్ధం అత్యంతరంగా ఉంది అయినా యూరోపులో యుద్ధం ముగిసిన తర్వాతకూడా పసిఫిక్కులో జయించటం సులభంకాదు." అని అమెరికను నౌకాధిపతి ఎడ్మిరల్ ఎర్నెస్టు జెకాను నేడు తెలిపెను.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 20:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెషిన్‌పప్పు ఆఫీసు వెల 62-0-0 62-8-0 వేరు సెనగ మానె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి చెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్ టాక్సుతో వస్తే 162-0-0 పెంకాయ మానె 38 పౌను గల డబ్బా 1 కి 19-8-9 కొబ్బరి కాయలు (సీలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుబగదాది 11 వ రకం 170-0-0

చక్కెర: కాన్పూరు 51-0-9 52-0-9 బంగారు, వెండి: నవరసు 1 కి (విల్లరదర) 45-8-0 పెట్లాంగాడు తులం 65-0-0. పీనవెండి తులము 100 కి (రెడి) 120-0-0 తులం వెండి 1 కి 1-4-0.

పేర్సుటాక్సు. ప్రత్యేకం

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, నవంబరు 20:

వెండి హాజరు	118-6-0
,, సెటిల్మెంటు వాయిదా	117-10-0
బంగారు హాజరు	64-10-0
,, సెటిల్మెంటు వాయిదా	64-6 0
సవరసు	45-4-0

★ మద్రాసు స్టార్ లో ★
24-11-44 శుక్రవారం నాడు బ్రహ్మాండమైన విడుదల

బాంబే టాకీస్ వారి
నూతన చిత్రము
చార్ అంఖేన్
లీలాచిట్నీస్, జైరాజ్, అపాలత.
దీనజన త్రాణపరాయణుడగు ఒక అనామక యువకుని జీవిత చరిత్ర.
బాంబే టాకీస్ వారి మరియొక విజయ పతాకం.

పాఠశాల విడిచిన యువకులు



రాయల్ యిండియన్ నేవీ గొప్ప సాంప్రదాయమైన చరిత్రకలది. దానికెంతో మహత్తరమైన భవిష్యతు కలదు. ఈ భవిష్యతులో పాల్గొనుటకు చురుకుదనము గల యువకులకు యిదిగో మంచి అవకాశము 17½ సం॥లు దాటి, మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైన పరీక్ష గాని ప్యాసయి వున్న యే యువకుడైననూ, యిపుడు నౌకాదళములో రైటరుగా చేరటానికి అవకాశం వున్నది. భోజనము, దుస్తులు, నివాస వసతి వుచితంగా యిస్తారు. ప్రారంభ జీతం నెలకు రు 60/-లు ప్రమోషన్ పొందటానికి గొప్ప అవకాశాలు వుంటవి. గుమాస్తావనిలో అభిరుచికల యువకులకు మంచి తరుణము. ఇపుడే స్వయముగా గాని ఉత్తరము ద్వారా గాని దగ్గరవున్న రిక్రూటింగు ఆఫీసుకు దరఖాస్తు పెట్టుకొనుడు.

R·I·N
India's Navy

★ ఆర్.ఐ.ఎన్.లో రైటరుగా చేరినవారికి ప్రారంభ జీతము నెలకు రు 60/- లున్ను నెలకు రు 3/- ల డెఫర్డు జీతమున్ను యివ్వబడును. దీనికితోడు నివాస వసతి, రేషనులు, బట్టలు, వైద్యసౌకర్యములు ఉచితంగా యివ్వబడును. ఇంకా ధారాళమైన శలవు సౌకర్యములు, అదనపు అలవెన్సులు కలవు.

రైటర్లు దిగువ పనులను నేర్చుకొందురు . . .

టైపురైటింగు, ఫైలింగు, వుత్తరాలువ్రాయుట, పంపుట మొదలైన పనులతోపాటు సెక్రటేరియల్ పనులు • అన్నిరకముల స్టోరుల గురించిన లెక్కలపని • క్యాషియర్ పనులు, నావకంపెనీలడబ్బు చెల్లించుట, లెక్కలువ్రాయుట • రికార్డులను నిర్వహించుట • ఆర్. ఐ. ఎన్. లో వివరించిన శిక్షణ కనుకూలముగా నౌకా చట్టము • కోడులను నిర్వహించుట • పిల్లలు, రైఫులు వుపయోగించుట • తెడ్డులతోను, తెరచాపలతోను బోటులను నడపుట • విషవాయువునివారక సాధనములు • ప్రథమ చికిత్స.

యుద్ధానంతరము మీ భవిష్యదవకాశములుగూడ ఆలోచించుకొనుడు!

పారపారశ్రామీకరంగములో యిండియా సత్వరాభివృద్ధి గాంచుచున్నది. యుద్ధానంతరము పరిశ్రమలు చక్కబడిన తరవాత సివిల్ వుద్యోగములకు బాగా ట్రేయినింగు అయిన వారు తప్పక కావలసియున్నారు. రాయల్ యిండియన్ నేవీలో రైటర్లకు యివ్వబడు ఆఫీసు ట్రేయినింగు, దినవారీ చర్యయొక్క అనుభవము, మొదలైనవి, యుద్ధానంతరము సివిల్ వుద్యోగములలో చేరిన తరువాత వారికి యెంతో అమూల్యముగా నుపకరింపగలవు.

దిగువ తెలిపిన యే రిక్రూటింగు ఆఫీసుకైనా నేనే వ్రాయుడు:

మదరాసు:-పురుసేటలైన్స్, మౌంటు రోడ్ పోస్టు ఆఫీసు. బెజవాడ:-బందరురోడ్. విశాఖపట్టణము:-ఆంధ్ర ఇంజనీరింగు వర్క్స్ బెంగుళూరు:-కబ్బన్‌రోడు. బిల్డింగ్సు, విశాఖపట్టణం వాల్తేరు రైల్వేస్టేషన్.

No. 610

యుద్ధంలో డన్‌లప్



మన విమానాలన్నీ క్షేమంగా తిరిగివచ్చాయి

యుద్ధంలో అక్షరాజ్యాలు గెలిచే అవకాశాలను 1943 లో మిత్ర బాంబర్ విమానాలు నాశనం చేశాయి; 1944 లో ఇవి విజయాన్ని మిత్రరాజ్యాలకు మరింత దగ్గరగా తీసుకువచ్చాయి.

బాంబర్ విమానాలు దండయాత్రలు జరపడానికి అనేకం తోడ్పడాలి. వీటిలో ముఖ్యమైన వాటిలో టైర్లుకూడా వున్నాయి. ఆధునిక భారీ బాంబర్ విమానాలకు ప్రత్యేకంగా నిర్మించబడిన టైర్లు అవసరం. ఇవి అద్భుతంగా పనిచెయ్యగలవై వుండాలి. ఇవి బహు చిన్నవిగా, బలిష్ఠమైనవిగా, అన్ని వాతావరణాలకు సరిపడినవిగా, విమానంతో పాటు పెద్దబరువును మొయ్యగలిగినవిగా, విమానం కిందికి దిగినప్పుడు దానికి కదుపులేకుండా చెయ్యగలిగినవిగా వుండాలి. బాంబర్ విమానాలకు తగిన టైర్లు సప్లయిచేసి డన్‌లప్ కంపెనీవారు విజయ సాధనకు తోడ్పడమే కాకుండా, రబ్బరు టైరుల నిర్మాణంగురించి అమూల్యమైన పాఠాలు తెలుసుకున్నారు. యుద్ధానంతర ప్రపంచంలో విమానాలకేమి, రోడ్లపై వెళ్ళే లారీలు, మోటారులు మొదలైన వాటికేమి డన్‌లప్ కంపెనీవారు నూనుపటికంటె బలిష్ఠమైనవీ, సురక్షితమైనవీ, చవకగా లభించేను టైరులను నిర్మిస్తారు.

డన్‌లప్

యుద్ధ, శాంతి సమయాలలో ఎల్లప్పుడు అగ్రస్థానమే.

DK-260-TG

ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: మచిలీపట్టణము.

1943 లో వ్యాపారము . . 54½ లక్షలు
అమలులోనున్న వ్యాపారము 2¼ కోట్లు
ఆస్తులు . . . . 55 లక్షలు
ఎక్స్‌పెన్స్ రేష్యో (రెన్యూయల్) 12%

తక్కువ ప్రీమియములకు, సత్వరము క్లెయిములు చెల్లించుటకు, లాభదాయకమైన ఏర్పాట్లకు, భారతదేశము సందంతటను ప్రసిద్ధిచెందిన బీమా కంపెనీ.

మద్రాసు బ్రాంచి:
ఆంధ్ర ఇన్సూరెన్స్ బిల్డింగ్,
తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు.
బ్రాంచీలు:
కలకత్తా, నాగపూర్, ఎర్నాకులము, అనంతపురం, బరంపురం.

Edited, Printed & Published by S.Sambhuprasad at the Andhra Pathrika Press, 7 Thambu Chetty St. Madras